మనం కర్నూలు
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16


జన్మభూమి కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న డిప్యూటీ సీఎం కేఈ

జన్మభూమి ద్వారా ప్రజల వద్దకే పాలన..
డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

ప్రభుత్వ పథకాలు

ప్రతి ఒక్కరికీ చేర్చడమే లక్ష్యం



పత్తికొండ, జనవరి 02, మనంన్యూస్ : ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పులికొండలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చడంలో తమ అధినేత ముందున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఇంకా లబ్దిదారులకు ఎవరికైనా అందకపోతే.. జన్మభూమి కార్యక్రమంలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు తీసుకువచ్చి పరిష్కరించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని చెప్పారు. ముఖ్యంగా అర్హులెన ప్రతి ఒక్కరికి ఫించన్, రేషన్ కార్డు, ఇళ్లు ఇస్తామన్నారు. పార్టీలకు అతీతకంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా అందని పక్షంలో జన్మభూమి కార్యక్రమంలో తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియెజకవర్గ ఇన్చార్జ్ కె.యి.శ్యామ్ బాబు జె.సి.ప్రసన్నకుమార్ జిల్లా ఉఫాదక్షులు సాంబశివరెడ్డి జెడ్పీటీసీ సుకన్య ఎం.పి.పి.రాజెశ్వరీ గ్రామ సర్పంచులు రంగమ్మ, నారాయణ స్వామి, మండల కన్వీనర్ చెన్నమనాయుడు ఇతర ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి ఉద్దేశం

మంత్రి భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 02, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమము జన్మభూమి మా ఊరు ఈ కార్యక్రమాలు ప్రజల కోసమేనని ప్రజల కష్టాలను తీర్చడం కోసం వారి సమస్యలను పరిష్కరించడం కోసమే 5వవిడత జన్మభూమి కార్యక్రమం ఉద్దేశమని పర్యాటక శాఖామంత్రి భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. మంగళవారం నాడు మండలంలోని బత్తలూరు గ్రామంలో అలాగే ఆళ్లగడ్డ నగర పంచాయతీల్లోని కార్యాలయం ఆవరణంలో జన్మభూమి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మంత్రి అఖిలప్రియ పాల్గొన్నారు. రాష్ట్రము విడిపోయి బాధల్లో ఉన్న కూడా ఆర్థికభారంవున్న కూడా ప్రజల సమస్యలను తీర్చడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు ప్రజలను గట్టెక్కిన ఉద్దేశ్యమని 5 వ విడత జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యమంత్రి పచ్చజెండా ఊపారని జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు డైరెక్టుగా తమ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని రావడం అర్జీ లనుతీసుకోవడం వాటిద్వారా సమస్యలను పరిష్కరించడంమే జన్మభూమి ఉద్దేశ్యమని మంత్రి తెలిపారు. గత 4వ విడత జన్మభూమి లో ఇచ్చినటువంటి ప్రజల సమస్యలను చాలా మిగతా 2లో...


చంద్రన్న సంక్రాంతి కిట్లను అందజేస్తున్న మంత్రి అఖిల


చోరికి గురైన వివరాలను తెలుపుతున్న మహిళ (ఫైల్)

పెరుగుతున్న దొంగతనాలు..

పట్టపగలే దొంగల స్త్వర విహారం • రోజురోజుకు అధికం అవుతున్న కేసులు
పోలీసుల తీరుపై పలువిమర్శలు • పక్క ప్లాన్ ప్రకారమే చోరీలు జరుగుతున్నాయా..?

కర్నూలు జనవరి 02, మనం న్యూస్: వరుస దొంగతనాలతో జిల్లా వాసులు హడలెత్తి పోతున్నారు.పట్ట పగలే దొంగతనాలు జరగడంతో బెంబేలెత్తి పోతున్నారు.ఏక్షణాన ఏమి జరుగుతుం దోనని బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు.ఇంటికి తాళం పడిందా ఇక అంతే..సంగతులు అన్న పరిస్థితి నెలకొంది.ఇంతలా దొంగతనాలు జరుగుతున్న సి సి కెమెరాల్లో మాత్రం ఎక్కడ దొంగల ఆనవాళ్లు లభించడం లేదంటే దొంగలు ఎంత పక్క ప్లాన్ గా వ్యవహరిస్తున్నారో అర్థ చేసుకోవచ్చు.దొంగలను పట్టుకోవడం లో పోలీసులు విఫలం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పోలీస్ యంత్రాంగం, ఫ్రెండ్లీ పోలీసింగ్,స్వచ్ఛంద,ఇతర కార్యక్రమాల పేరుతొ ప్రజలకు దగ్గరయ్యేందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.ఇదే సరైన సమయం అనుకున్నారో ఏమో తెలియదు కానీ దొంగలు జిల్లా లో భీభత్సము సృష్టిస్తున్నారు.దింతో పోలీసులు దొంగతనాలను అరిలాట్టడంలో మిగతా 2లో...

పెరుగుతున్న దొంగతనాలు...

(మొదటి పేజీ తరువాయి)

విఫలం అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

బెంబేలు ఎత్తుతున్న ప్రజలు...

జిల్లాలో వరుస దొంగతనాలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. గత సంవత్సరం నవంబర్ 27 బనగానపల్లెలో పట్టపగలు వరుసగా ఉన్న రెండు ఇళ్లలో చోరీలు జరిగాయి. ఒక ఇంట్లో 39 తులాల బంగారం రూ . 20 వేల నగదు అపహరణకు గురైంది.అయితే పోలీసులు మాత్రం 32 తులాల బంగారం పోయిందని కేసు నమోదు చేశారని బాధితులు తెలిపారు.అలాగే పక్కన ఉన్న ఇంట్లో 8 తులాల బంగారం తో పాటు రూ. 10 వేల నగదు అపహరణకు గురైంది. అలాగే కోసిగి యస్టీఆర్ కాలనీలో ఇంట్లో ఎవరులేని సమయంలో దొంగలు ఇంట్లో ఉన్న రూ.80 వేల నగదు,24 తులాల వెండి,ఒకటిన్నర తులం బంగారం చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.అలాగే రుద్రవరం లోని శివాలయంలో దొంగలు ఏకంగా దేవుడి హుండీని పెకిలించి దొంగతనానికి పాల్పడ్డారు.అయితే ఎలాంటి కేసు నమోదు కాలేదని గ్రామస్థులు తెలుపుతున్నారు. వరుస దొంగ తనాలు జరుగుతున్నా దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యము వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కేసుల పరిష్కారంలో జాప్యం

చోరీకి గురైన వస్తువులు నగదును స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పజెప్పాలంటే పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది.జిల్లాలో జరిగిన కొన్ని దొంగతనాలకు సంబంధించి ఇప్పటివరకు కుడా ఛేదించలేకపోయారు.ఒక వేల దొంగతనాలు జరిగినా అలాంటి వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదు.

ఇదిలా ఉంటె చోరీలు జరిగిన కొన్ని పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన తర్వాత ఛేదించకుంటే శాఖా పరమైన నోటీసులు అందుకోవాల్సి వస్తుం దని అధికారులు జాగ్రత్తలు పడుతున్నారు.ఇలా దొంగతనాల కు సంబంధించిన చాలా కేసులు తెరమీదకు రాకముందే పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పక్కా ప్లాన్ ..

దొంగలు పక్క ప్లాన్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. నేరాల నియంత్రణకు పోలీసులు సి సి కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని ముందుగా పసిగట్టుతున్న దొంగలు పట్టణంలో గ్రామాల్లో దొంగతనాలకు తెగబడుతున్నారు.తాళాలు వేసిన ఇండ్లను పగలు తిరిగి చూసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. చోరీలకు పాల్పడ్డ దొంగలు ఎక్కడ సి సి కెమెరాలకు చిక్కక పోవడంతో అటు పోలీసులను ఇటు ప్రజలను సైతం విస్మయానికి గురిచేస్తుంది.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి ఉద్దేశం

(మొదటి పేజీ తరువాయి)

మటుకు ఇచ్చినట్లయింది మరే ఐదో విడత జన్మభూమి లో కూడా మిగిలిన ప్రజల సమస్యలు తీర్చడం జరుగుతుందని అలాగే ఎలాంటి సమస్యలు ప్రజలు తెలపకుండా ఉండేవిధంగా తమ వంతు ప్రయత్నం చేస్తున్నానినీఆమె తెలిపారు. ఆళ్లగడ్డలో నగర పంచాయతీల్లో సమస్యలు కొన్ని ఉన్నాయని ఆ సమస్యలన్నీ త్వరలోనే తీరుస్తామని ముఖ్యంగా రోడ్ల సమస్యలు డ్రైనేజీ సమస్యలు చాలా ఉన్నాయని వాటిని తొందర్లోనే పరిష్కరించే దిశగా చేస్తామని పట్టణంలో వర్షాలు వస్తే కాలువలోని నీరు రోడ్లపైకి వస్తున్నాయని రోడ్లన్నీ బురదతో దర్శనమిస్తున్నాయని మంత్రి వాపోయారు కనుక నగరపంచాయతీ వెంటనే మెలకలవాగు కాలువను శుభ్రపరచాలని ఈ కాలువ వల్ల చాలా అంటు రోగాలు వచ్చే ప్రమాదం కూడా ఉందని కనుక వెంటనే మరమ్మతులు చేసామన మొలకల శీ మొలకల వాగు 3 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన నంద్యాల ఎన్నికలురావడంతో ఆలస్యం అయిందని మొలకల వాగుకు 15రోజుల్లోనే టెండర్ల పిలిపించి శంకుస్థాపన చేస్తామని మొలకల వాగు త్వరలోనే పూర్తవుతుందని మంత్రి తెలియజేశారు అలాగే గతంలో పట్టణంలో త్రాగునీటి సమస్య ఉండేదని కానీ అలాంటి సమస్య ఇప్పుడు లేదని గన్నేరు రిజర్వాయర్ నుండి ఏడు కోట్ల రూపాయలతో త్రాగునీటి సమస్యలుతీరుస్తానని మంత్రి చేశారు ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని అలాగే పొదుపు సంఘాల గ్రూపులకు దేశంలోనిఆదర్శమైన పొదుపు సంఘాలుగా గుర్తింపు చ్చాయని ఇతర రాష్ట్రాల నుండి మన పొదుపు సంఘాల ఆదర్శంగా తీసుకుంటున్నారని ఇక్కడికి వచ్చి ఇక్కడ జరిగే వ్యవహారం పొదుపు సంఘాల వారిద్వారా సలహాలు తీసుకొని వెళ్తున్నారని ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి చెందుతారని తమ కుటుంబ పోషణకు వారే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని లక్ష సంపాదించుకుని దిశగా పొదుపు మహిళలు ఉన్నారని కుటుంబాన్ని ఆదుకునే దిశగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని చంద్రన్న భీమా ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ ఒక వరం లాంటిదని పదిహైదు రూపాయలు చెల్లిస్తే సహజ మరణానికి 2లక్షలు బీమా వస్తుందని ప్రమాదవశాత్తు వ్యక్తి మరణిస్తే 5లక్షలు వచ్చే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని రాష్ట్రంలోని ప్రజలందరికీ ఈ బీమా సౌకర్యాన్ని కల్పించారని ప్రతీ వ్యక్తి కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను కోరారు. మరణించిన వ్యక్తులకు ప్రమాద మొత్తాలతో పాటు తిరిగి వారికి పెన్షన్ రూపంలో పన్నెండు వందల రూపాయలు చెల్లించే విధంగా ఉంటుందని, అలాగే పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ తయారు చేసే విధంగా సీఎంతో మాట్లాడినట్లు అలాగే మంత్రి నారాయణతో మాట్లాడినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ బివి రామిరెడ మండలాధీశుడు బండి చంద్రుడు తాహసిల్దార్ లక్ష్మీదేవ ఎంపీడీవో చిన్న రాముడు ఛైర్పర్సన్ ఎద్దుల ఉషారాణి కమిషనర్ వెంక ట్రామిరెడ్డ ఉప తాహసిల్దార్ సత్య శ్రీనివాస్ టిడిపి కన్వీనర్ శేఖర్ రెడ్డి జడ్పీటీసీ చాంద్ భాష, సింగం వెంకటేశ్వర్రెడ్డి జాఫర్ రెడ్డి కౌన్సిలర్లు చంద్రశేఖర్రెడ్డి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పులికనుమ తూముకై ఉద్యమిస్తాం

- పులికనుమ సాధన కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు
- తూము ద్వారా కోసిగి వాసులకు తాగు, .

సాగినీరు ఇచ్చేదాక పోరాడుతామని హెచ్చరించిన వైనం



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ కన్వీనర్

కోసిగి, జనవరి 02 (మనం న్యూస్) : కోసిగి సమీపంలో ఏర్పాటు చేసిన పులికనుమ ప్రాజెక్ట్ కు కోసిగి వైపు తూము ఏర్పాటు చేసి, కోసిగి రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు అందించేంత వరకు పులికనుమ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఆ కమిటీ కన్వీనర్ రాముడు పేర్కొన్నారు. మంగళవారం కోసిగిలోని భీరప్ప దేవాలయం ఆవరణంలో అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, రైతులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వైకాపా నాయకులు మురళీ రెడ్డి, బెట్టన గౌడ్, లవకుశ ఈరన్న, కాంగ్రెస్ నాయకులు మాణిక్యరాజు, తిప్పయ్య, సీపీఎం నాయకులు లింగన్న, తిక్కన్న, మల్లయ్య, సీపీఐ నాయకులు రాజు, వాల్మీకి నవ సంకల్పం నాయకులు నాగరాజు, మధు, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గప్ప,తదితర సంఘాల నాయకులు హాజరై పులికనుమ తూము ఏర్పాటు విషయమ పై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్ట్ కోసిగి మండల ప్రజల హక్కు అని, ఆ ప్రాజెక్ట్ నుండి సాగు, తాగు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తీవ్రంగా రైతులు నష్ట పోయిన మండలం వైపు తూము ఏర్పాటు చేయక పోతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు. తూము సాధన కోసం దశల వారిగా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు. అనంతరం పులికనుమ తూము సాధన కమిటీని ఎన్నుకున్నారు.

ఆకట్టుకున్న అంగన్‌వాడిల ప్రదర్శన



ప్రదర్శనను పరిశీలిస్తున్న అధికారులు

కౌతాళం జనవరి2 (మనం న్యూస్): జన్మభూమి-మా ఊరు సందర్భంగా ఆయా గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మంగళవారం నదిచాగి, కుంబళనూరు గ్రామాలలో కార్యక్రమం జరుగగా నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం ప్రదర్శనను పరిశీలించారు. ఆకు కూరలు, కాయగూరలు, కోడిగుడ్డు పోషకాలతో కూడిన పలు వంటకాలు ప్రదర్శించారు. ఇలాంటి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్నే అందించాలని నోడల్ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ సూశీలమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


ఘనంగా ప్రారంభమైన జన్మభూమి



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి

చాగలమర్రి, జనవరి 02, మనం న్యూస్: మండల పరిధిలోని వనిపెంట, గొడిగానూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమం ఈ 2 గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఎంపీడీవో రాణెమ్మ,, నోడల్ ఆఫీసర్ సంజీవరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా వారు జన్మభూమి కార్యక్రమాన్ని, జన్మభూమి- మా ఊరు అనే ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం అధికారులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజలు కార్యక్రమం కొచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలో ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు ఎంపీడీవో , అంగన్వాడి సూపర్వైజర్, గ్రామ సర్పంచ్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హాక్, ఏఎంఈఓ అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ ఉపాధి హామీ ఏపీఓ , హౌసింగ్ ఏఇ పవర్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ కేసులు నమోదు



ఎస్ఐ గూడూరు, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని కే.నాగలపురం పోలీసు స్టేషన్ పరిధిలోని బళ్లారి హైవేపై నిర్వహించిన వాహనాల తనిఖీలో పలువురుపై కేసులు నమోదు చేశారు. మంగళ వారం జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టి ఆదేశాల మేరకు ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో బాగంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న ముగ్గురు వాహన దారులపై కేసులు నమోదు చేయగా రికార్డులు చూపని వాహనచోదకులకు రూ.20 వేలను జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చోదకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న పి.డి పుల్లారెడ్డి



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మీనాక్షినాయుడు



కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న మీనాక్షినాయుడు

- జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోనిరూరల్ జనవరి2 (మనం న్యూస్): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. మండల పరిధిలోని దిబ్బనకల్ గ్రామం లో మంగళవారం 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాటా ్లడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మ భూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఇందులో భాగంగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేదుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కాని, అర్జీల రూపంలో అధికారులకు తెలపాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ప్రవేపెట్టిన చంద్రబీమా పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణ మరణానికి రూ.2లక్షలు, ప్రమాదంలో మరణించి న వారికి రూ.5లక్షలు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. అలాగే పింఛన్లు, ఎన్టీఆర్ గృహా లు, డ్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ వంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. అనంత రం చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, డ్వామా పి.డి పుల్లారెడ్డి, తహశీల్దార్ శ్రీనాథ్, సిడిపివో శాంతిదుర్గ, హౌసింగ్‌బోర్డు ఏఈ, టిడిపి నాయ కులు దేవేంద్రప్ప, ఫక్రుద్దీన్, గుడిసె శ్రీరాములు, రామస్వామి, గోపాల్, సర్పంచ్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల దేశ వ్యాప్త సమ్మె



నంద్యాల(క్రైం),జనవరి02, మనంన్యూస్ : కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో, నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టినందుకు నిరసనగా భారతీయ వైద్య సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం దేశ వ్యాప్తంగా వైద్యులు బ్లాక్ డే (చీకటి రోజు) గా పాటించారు. ఇందులో భాగంగా నం ద్యాల ఐఎంఎ ఆధ్వర్యంలో నంద్యాల ప్రాంత వైద్యులు తమ తమ ఆసుపత్రిల లో వైద్య సేవలు పగలంతా నిలిపివేశారు. మధుమణి హాలులో సభ జరిపి అక్కడ నుంచి ర్యాలీ నిర్వహించారు.ఐ.ఎం.ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎం ఎ అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, కార్య దర్శి బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మధు సూదనరెడ్డి,సహదేవుడు అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు దేశంలో ఆరోగ్య రంగాన్ని కలుషితం చేసి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నదని అన్నారు. వైద్యుల ప్రమే యం లేకుండా వైద్య ఆరోగ్య రంగాన్ని నియం త్రించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ బిల్లు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా ఆసుపత్రులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

యమ్ ఆర్ పి నాయకుల శుభాకాంక్షలు

ఉయ్యాలవాడ , జనవరి 02,మనంన్యూస్ః మండల కేంద్రంలో ఉయ్యాలవాడ యస్ ఐ నిరంజన్ కుమార్ రెడ్డిని మండల యమ్ ఆర్ పి నాయకులు జయరాం ,క్రిస్టఫర్ ,లింగన్న,తదితరులు కలసి పుష్ప గుచ్ఛం అందించి ,పూల మాలతో సత్కరించారు అనంతరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు , మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెదేపా వైకాపా నాయకులకు ప్రజలు ఇంటివద్దకు వెళ్లి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

వ్యవసాయ అధికారి కార్యలయంలో నూతన సంవత్సరం వేడుకలు

మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అధికారి సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమం లో యమ్ పి ఓ లు శశి, శివ, బాబు,శ్రావణి, ఇందు, కీర్తి,తదితరులు పాల్గొన్నారు.


ఆర్ పాంపల్లెలో చర్చి లో నూతన సంవత్సర వేడుకలు

మండలం పరిధిలోని ఆర్ పాంపల్లె చర్చిలో పాస్టర్ విక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంసందర్భంగా ఆయన యేసు క్రీస్తు సందేశాన్ని ప్రజలకు వివరించారు కార్యక్రమం లో పిల్లలు, పెద్దలు, మహిళలు, వయోభేదం లేకుండా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వెలవెల బోతున్న సబ్‌రిజిస్టర్ కార్యాలయం

- విధులలో నిర్లక్ష్యం

ప్యాపిలి, జనవరి 02, మనం న్యూస్ః మండ ల కేంద్ర ప్యాపిలో స్థానిక రిజిష్టర్ కార్యాలయం మంగలవారం సిబ్బంది గైహజరుతో వెలవెల బోయింది. 2014 నుండి సబ్‌రిజిష్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారి సితారామయ్య ఈ నెల పదవి విమరణ చేయండతో కాలి ఏర్పాడింది. కీళక అధికారి లెకపోవడంతో సిబ్బంది అడిండి అటాగా పాడిందే పాటాగా వ్యవరి స్తున్నారు. ఇద్దరు జూనియర్ అస్టి టెంట్లు, అటెండర్ అందుబా టులో లెకపోవడంతో మంగళ వారం రిజిష్ట్రెషన్‌కు అంతరాయం ఏర్పాడింది. కోట్లాది రూపాయాలు అధాయం ప్రభుత్వానికి తమ శాఖ ద్వారా సమకూరుతుందన్న భీమా ఈ శాఖలో స్వష్టంగా కనిపిస్తుంది. ఫలితంగా విధులలో బాధ్యతారహిత్యం నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందిగా గురవుతున్నారు. స్టాంప్‌ల కోరతా ఎ రిజిష్ట్రెషన్‌కి ఎంత రూసుము వసులు చేస్తున్నారో సమాసారం లెక ప్రజలు దళారులను అశ్రీహి స్తున్నారు. ఫలితంగా దళారులు వినియోగదారునుండి అందినంత దోషుకుంటున్నారు.



ఫుట్ బాల్ విజేత కొణిదెల పాటశాల జట్టు



విజయం సాధించిన ఫుట్ బాల్ జట్టు తో ఉపాధ్యాయ బృందం

నందికొట్కూరు,జనవరి 2,మనం న్యూస్;- నందికొట్కూరు జోన ల్ గేమ్స్ లో భాగంగా నందికొట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ముందస్తు గా నిర్వహించిన ఫుట్ బాల్ క్రీడలో జూనియర్ (-14) విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిదెల జట్టు వరుసగా 4 మ్యాచ్ లలో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచిందని పాఠశాల ప్రధా న ఉపాధ్యాయుడు శ్రీ సత్యం గారు తెలిపారు. పాఠశాల విజయం సాధించడానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ గారిని, మరియు క్రీడాకారులను పాఠశాల ఇంఛార్జి మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రసాద్ గారు, స్టాఫ్ సెక్ర టరీ ఖాజా హుస్సేన్ మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయ పాల్గొన్నారు.

మన రైతువాణి క్యాలెండర్ ఆవిష్కరణ



బేతంచెర్ల, జనవరి 2,మనం న్యూస్;- బేతం చెర్ల స్థానిక రైతు సంఘం కార్యాలయం నందు మం గళవారం ఆ సంఘము జిల్లా కమిటీ సభ్యుడు లంకా సుబ్బారాయుడు ఆధ్వర్యంలో మన రైతు వాణి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు పంటలు పండించి పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కురుకుపోయారని, ప్రభుత్వం రైతుల పై చిన్న చూపు చూడడం మంచిది కాదని, రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్న ప్రభుత్వానికీ అతి త్వరలో రైతులు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, గోకరి బాష, గుటూ పల్లె రాముడు, సిర్ప వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, డీలర్ శ్రీనివాస రెడ్డి,తెలుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

మాలమహనాడు మండల అధ్యక్షునిగా ట్రాక్షి గిద్దయ్య



అధ్యక్షుడు ట్రాక్షి గిద్దయ్య

గూడూరు, జనవరి 02, మనం న్యూస్: గూడూరు మండలం మాల మహనాడు అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ట్రాక్షి యం.గిద్దయ్య ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవా రం పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో కొత్తగా ఏకగ్రీవంగా ఎన్ని కైన మాలమహనాడు అధ్యక్షులు , కమిటీ సభ్యులకు స్థానిక కాలనీ వాసులు పూలతో సత్కరించారు. ఈ సందర్బంగా మాలమహనాడు అధ్యక్షుడు గిద్దయ్య మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మాలమహనాడు జిల్లా అధ్యక్షులు యాట ఓబులన్న ,రాష్ట్ర పంటగాని రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికున్నందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మాలమహనాడును బలోపేతం చేసి కుల సంఘాల ఆధ్వర్యంలో మరిన్ని సేవలను అందిస్తామని వారు పేర్కొన్నా రు. నూతన మాలమహనాడు మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కృష్ణ, కార్యదర్శిగా వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా యం.నడిపి రంగడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుకమిటీ అధ్యక్షులు గిద్దయ్య తెలిపారు. కమిటీ సభ్యులుగా యం.నాగరాజు, ఆటో మల్లి ,శ్రీనులతో పాటు 20 మందిని కమిటీలో నియమితులైయ్యారు.

విజిలెన్స్ దాడులు షాపులు మూసివేతా

ప్యాపిలి, జనవరి 02, మనం న్యూస్ః మండల కేంద్రఅయిన ప్యాపిలిలో మంగళవారం విజిలెన్స్ అధికారుల దాడులతో వాణిజ్య సముదాయాలు అన్ని మూత పడ్డాయి. బంగారం, ఆయిరన్, బియ్యం గోడలు, కంది వ్యాపారస్తులు, కిరణాన, వస్త్ర దుఖాన దారులు తమ షాపులను మూసి వేశారు.

మండలంలో ఘనంగా ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం



వృద్ధులకు పింఛన్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

రుద్రవరం,02 జనవరి, మనం న్యూస్: మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమం మంగళవారం గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఎంపీడీవో నీరజ, నోడల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా వారు మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని, జన్మభూమి- మా ఊరు అనే ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం అధికారులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజలు కార్యక్రమం కొచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలో ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు ఎంపీడీవో నీరజ, అంగన్వాడి సూపర్వైజర్, గ్రామ సర్పంచ్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, ఏమ్ఈఓ సాహెబ్ హుస్సేన్, రుద్రవరం పశువైద్య సంచాలకులు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ జార్జ్, ఉపాధి హామీ ఏపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఇ రాజారఘు వర్మ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి వాహనం బోల్తా



రుద్రవరం, జనవరి 02, మనం న్యూస్: మండల పరిధి లోని కోటకొండ గ్రామ సమీపం లో అదుపుతప్పి వాహనం బోల్తా పడింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం గాజులపల్లె నుండి రుద్రవరం వస్తుండగా ఏపీ21 ఏ. వి. 5949 నెంబరు గల స్కార్పియో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గొంతులో బోల్తా కొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న డ్రైవర్ రమేష్ కు స్వల్ప గాయాలయ్యాయి.

నిర్దిష్టమైన ప్రణాళికలతో రండి

- **నోడల్ ఆఫీసర్**



నోడల్ ఆఫీసర్ వెంకట రమణ

బేతంచెర్ల, జనవరి 02, మనం న్యూస్ ః బేతంచెర్ల మండలంలోని రంగాపురం, అంబాపురం గ్రామాల్లో ఘనంగా 5 వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం తొలి రోజు అధికారులు రెండు గ్రూప్ లుగా ఏర్పడి ఘనంగా నిర్వహించారు.రంగాపురం గ్రామంలో తహశీల్దార్ అంజనా దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ పలు శాఖల అధికారులు వారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అవి ఎలా ప్రజలకు చేరువౌవుతున్నాయో వివరిస్తూ, ప్రజల కోసం ఇంకా ఏమి చేస్తే సంతృప్తికరంగా ఉంటుందో ప్రభుత్వం ఆవిందంగా ముందుకు పోయేందుకు ప్రణాళికలు రచిస్తుందన్నారు. అంబాపురం గ్రామంలో జరిగిన జన్మ భూమి కార్యక్రమం ఎంపీడీఓ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బి. వెంకట రమణ మాట్లాడుతూ జన్మ భూమికి వచ్చే మండల స్థాయి అధికారులు నిర్దిష్టమైన ప్రణాళికలతో రావాలని,ప్రణాళిక లేకుండా సమావేశానికి వచ్చి ప్రజల సమస్యలను తప్పుడు దోవ పట్టించడం మంచిది కాదని, చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించి, లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం తరపున అధికారులు ముందుండి నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, ఎల్ల నాగయ్య, ఎంపీటిసి లు సుధాకరప్ప, లంక సుబ్బారాయుడు, జడ్ పి టి సి పద్మావతి, వలసల రామకృష్ణ,ప్రభుత్వ మండల స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండెకల్‌లో జన్మభూమి మాఊరు బహిష్కరణ



తుగ్గలి, జనవరి 2 (మనం న్యూస్): తమ గ్రామానికి తారు రొడ్డు సౌకార్యం కల్పించాలని కోరుతూ పెండెకల్ గ్రామానికి చెందిన ప్రజలు 5వవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని బహిస్కరించారు. మంగళవారము మండల పరిధి లోని ఎద్దులదొడ్డి, పెండెకల్ గ్రామాలలో ఆగ్రామాల సర్పంచు చక్రాల వీరేష్, బర్మా వీరేష్ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిచారు. అయితే పెండెకల్‌లో మాత్రం ఆ గ్రామానికి చెందిన ప్రజలంత ఎకమయి జన్మ భూమి మాఊరు కార్యక్రమాన్నిబహిస్కరించారు. దింతో అధికారలు చేసేదిలేక అక్కడ నుండి వెళ్లి పోయారు. ఉప ముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి ప్రాతినిధ్యం వహిస్తున్న సోంత నియోజకవర్గంలోనే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు బహిస్కరించారంటే ఇక రాష్ట్రంలో అభివృద్ధి ఏస్దాయిలో చేసారో ప్రజలే అర్దం చేసుకోవలసిన పరిస్దితి నెలకొంది. తమ గ్రామానికి తారు రొడ్డు సౌకర్యం కల్పిస్తామని గత నాలుగేళ్ల క్రితం ఇచ్చిన హామీని కూడా పాలక ప్రభుత్వం నిలబెట్టుకో లేకపోయిందిని గ్రామస్తులు పెర్కొన్నారు. ఇది వరకు జరిగిన 4వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని కూడా గ్రామస్తులు బహిస్కరించడం విశేషం. అయినప్పటికి పాలక ప్రభుత్వంలో, అధికారుల తీరులో మాత్రం చలనం లేకపోవవడం పలువుర్ని అశ్చర్యానికి గురిచేస్తోంది. మారుమూల గ్రామాలకు సెతం తాము రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని గోప్పలు చెప్పుకునే పాలక ప్రభుత్వం దినికేమి సమాదానం చేబుతుందో వారికే తెలియాలని గ్రామస్తులు తెలిపారు. పాలక ప్రభుత్వాలు మారినా తమ తలరాతలు మాత్రం మారడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. అత్యవసర పరిస్దితిల్లో వేరే ఊళ్లకు పోవాలంటే రోడ్డు సౌకర్యం సరిగా లేక ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తోందని వారు వాపోయారు. గత ఎన్నికల హమీలలో భాగంగా ప్రస్తుత శాసన సభ్యులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం తప్పకుండ కల్పిస్తాననీ హామిఇచ్చి నిలబెట్టుకోలేక పోయారని వారు విమర్శించారు. ఈ రొడ్డ మార్గం లో తాము వేరే గ్రామాలకు వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తోందన్నారు. ఇదే విషయంపె ఎన్నో మార్లు జిల్లా కలెక్టర్‌ను, అధికారులనూ కలసిన తమ వినతి పత్రాలను అందజేసినా ఫలితం లేకుండా పోతుందన్నారు.

తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేంత వరకు ప్రజాప్రతి నిధులు, అధికారులు గ్రామంలోకి రావడానికి వీలులేదని హుకుం జారీ చేసారు. ఈకార్యక్రమం లో నొడల్ అధికారి చెన్నయ్య, తహశీల్దార్ గోపాల్‌రావు, ఎంపిపి కొమ్ము వెంకటేష్, యంఇఓ రామా వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

మొదటిరోజు జన్మభూమి, మాఊరులో నిరాశ

- **ఐదవ విడత జన్మభూమి, మా ఊరు మొదటి రోజు మల్యాల గ్రామంలో**



మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు



నందికొట్కూరు రూరల్, జనవరి02,మనం న్యూస్ : మండల ప్రత్యేక అధికారి సత్యం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అందరితో ప్రభుత్వ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని. తమ తమ నివేదికను చదివి వినిపించారు. మరియు వారికున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులు దృష్టికి తీసుకు వచ్చారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లకొరకు. గతంలో జరిగిన జన్మభూమి, మాఊరు లో కార్యక్రమంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని. ఈ జన్మభూమిలో వస్తాయనుకున్న ప్రజలకు నిరాశ కలిగించింది అని కేవలం ఐదు మందికి మాత్రమే రేషన్ కార్డులు పంపిణీ చేశారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సారి కూడా అధిక సంఖ్యలో ప్రజలు వినతిపత్రాలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరం ప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి నాగరాజు,తహసీల్దార్ వెంకటేష్, ఎంపిడిఓ రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ రాజారత్నం,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మళ్లీ చంద్రబాబును సీఎం చేయడమే టీడీపీ లక్ష్యం

- **ఎమ్మెల్సీ సమంతక మణి**



సమావేశంలో మాట్లాడుతున్నసమంతక మణి

ప్యాపిలి, జనవరి 02, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు సీఎం చంద్రబాబు విజయనికి కృషి చేసి మళ్లి సీఎంగా చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని, డోన్ నియెజక వర్గ జన్మభూమి పర్యవేక్షక సమంతక మణి,(అనంతపురం ఎమ్మెల్సీ) తెలిపారు. ప్యాపిలి మండలంలో మంగళవారం 5 వ విడుతా జన్మభూమి- మాన ఊరు కార్యక్రమంలో బాగంగా పెద్ద పుజర్ల, చిన్న పూజర్ల, వెంగలాంపల్లి గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నయా లేదా అని తెలుసుకున్నారు. రుణమాఫి, ఫిన్షన్లు, పలు సంక్షేమ పథకాల సమస్యలపై అధికారులు, రాజకీయా ప్రజాప్రతినిధుల సమక్ష్యంలో చిర్చించారు. గ్రామ సభలో అందిన ప్రతి ఫిర్యాదును అన్‌లైన్‌లో నయోదు చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరస్వతి, చక్రవర్తి, ఎంపిడివో అమృత రాజు, తాశీల్దార్ గోవింద్ , వ్యవసాయ అధికారి అల్లిపిరా, టీడీపీ నాయుకలు మాజీ ఎంపిటి శ్రీనాసులు, గోల్ల రామ్‌మోహన్, లింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత బుల్లెట్ జట్టు



ఏనుగుబాల గ్రామం నందు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నందు విన్నర్స్‌గా ఎమ్మిగనూర్ బుల్లెట్ జట్టు ప్రదమ బహుమతి 20,116/-మరియు ద్వితియ బహుమతి ఏ నుగుబాల జట్టు10,116/- అదేవిదంగా షీల్ కె.ఆర్ .గౌడరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.ఆర్ .మురహరి రెడ్డి గారి చేతుల మీదుగ అందజేయదం జరిగింది. క్రీడలను పుర స్కరించుకొని మురహరి రెడ్డిగారు ప్రసంగిస్తు మం చి నైపున్యం కలిగి,యువత ఉన్నత శికరాలను అది రోహించాలని ఆయన తెలియజేసారు. ఈ కార్య క్రమంలో బి.జె.పి.మండల అద్యక్షులు కె.పి.ఉరు కుందు, బి.జె.పి గోనగెండ్ల మండల అద్యక్షులు కె.వీరా రెడ్డి,జిల్లా కార్యదర్సి నరసిమ్హులు, ఎమ్మిగనుర్ టౌన్ ప్రదాన కార్యదర్శి యు .జి.ప్రకాష్, టి. ఇంతియాజ్ ,యస్ .కిరన్ ,తిప్పయ్య, దావిదు, రజసేకర్,యెసురత్నం పాల్గొన్నరు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కొలిమిగుండ్ల, జనవరి 02, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమంను కొలిమిగుండ్ల మండలం కమ్మవారి పల్లె గ్రామం లో మంగళవారంమొదటిరోజు జన్మ భూమి కార్యక్రమంను ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రార్ధన ప్రారంభించి తదుపరి జన్మ భూమి ప్రతిజ్ఞ అధికారులు ప్రజలు చేత నిర్వహించారు.

తరువాత ఎమ్మెల్యే ఉపాధి పనికి సంబంధించిన వివరాలు అధికారులను అడగడం జరిగింది. అలాగే ఉపాధి పనికూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి


పింఛన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బీసీ

రైతులకు సంబంధించిన సమస్యలు వారికి క్రాప్ లోను నందు డబ్బులు ఇతర సమస్యలను పరిస్కరం కోసం అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. పొదుపు మహిళల సమస్య లు పీంఛన్ సమస్యల గూర్చి చెర్చించడం జరిగింది. ముఖ్యంగా మరుగుదొడ్లు మరియు ఎన్టీఆర్ గృహ నిర్మాణం పనులు ఎంతవరకు పూర్తి గా జరిగింది. ఇంకా ఎన్ని నిర్మాణంలో ఉన్నాయి పూర్తి నిర్మాణం కాని వాటిని తోరగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. జన్మ భూమి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన ఆర్జీలను మరియు వారి సమస్యలను పరిస్కరిస్తాం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ డిఎ రామకృష్ణ ,నోడల్ ఆఫీసర్ పుల్లయ్య ఎపిటిఓ వెంగన్న తహశీల్దార్ ఆంజనేయులు ఎపిడిఓ శోభ రాణి ఆఫీసు సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు.

పీఆర్సీ, డీఏ బకాయిలు చెల్లించాలి

- **సీపీఎస్ ను రద్దు చేయాలని ఎస్టీయు డిమాండ్**
- **ఎస్టీయు డైరీ, క్యాలెండర్ విడుదల చేసిన ఎంఈఓ, ఎస్టీయు నాయకులు**


ఎస్టీయు డైరీ, క్యాలెండర్ విడుదల చేస్తున్న నాయకులు


ఎంఈఓ కు కమిటీ ప్రతిని అందజేస్తున్న దృశ్యం

కోసిగి, జనవరి 02 (మనం న్యూస్) : ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టీయు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం మండల కేంద్రమైన కోసిగిలోని ఎమ్మార్సీ కార్యా లయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం 2018 సంవత్స రపు డైరీ, క్యాలెండర్ లను మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయు లు విడుదల చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యా యులందరూ అంకిత భావంతో విధులు నిర్వ హించాలని సూచించారు. అనంతరం ఎస్టీయు నాయకులు నూతన కార్యవర్గ ప్రతిని ఎంఈఓ కు అందజేశారు. నూతనంగా ఎంపిక చేసిన ఎస్టీయు మండల కమిటీ వివరాలను ఎంఈఓ వెల్లడించారు. గౌరవ అధ్యక్షులుగా చంద్ర శేఖర స్వామి, అధ్యక్షులుగా బి.రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శులు బి.శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జె. ఎర్రిస్వామి, సుధాకర్ బాబు,రంగస్వామి, తిప్పయ్యలతో పాటు మరి కొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు చెప్పారు. తదనంతర ఎస్టీయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బకాయి పడ్డ పీఆర్సీ , డీఏ లను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి డైరీ చాలా ఉపయోగ పడు తుందన్నారు. డైరీలో ఉద్యో గులకు సంబంధించిన జీఓ, సెలవులు వివరాలు సంపూర్తిగా ఉంటాయని వారు వెల్లడించారు. కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు తదిత రులు పాల్గొన్నారు.

పలుకూరులో 5వ విడత జన్మభూమి కార్యక్రమం

బనగానపల్లె రూరల్, జనవరి,02, మ నం న్యూస్ : మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పలుకూరులో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఎం.డి.ఓ. వెంకరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది. తెలుగుదేశం ప్రభుత్వం లో అర్హులైన వారందరికీ పింక్షన్లు మంజూరయ్యాయి. -137,తెల్లారేషన్ కార్డులు-20,అదేవిధంగా



బిరావోలు గ్రామానికి చెందినవారికి 37- పింక్షనులను ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, అంగన్వాడీ సూపర్ వైజర్ శాంత కుమారి, రామకృష్ణపురం ఎం.పిటి.సి.కరువాయలమ్మ, డాక్టరు సుబ్బయ్య, ఏ.ఈ.పుల్లయ్య, ఎలుస్యకా అధికారులు,పలుకురు, బీరవోలు, గోవిందిన్నె,దేవనగర్, గ్రామప్రజలు పలుగొన్నారు. ఆఫీసర్లు గ్రామప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.

5వ విడత జన్మభూమి కార్యక్రమం

ఉయ్యాలవాడ, జనవరి 02, మనంన్యూస్ : మండల కేంద్రమైన జన్మభూమి కార్యక్రమం అల్లూరు ,మాయలూరు ,గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది తహశీల్దార్ అధ్యక్షతన అల్లూరు గ్రామంలో ముందుగా ప్రార్ధన గీతం ఆలపించి ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పలు వినతులు రైతులు అందజేశారు పింఛన్లు రేషకార్డు ,గృహ నిర్మాణాలు తదితర అంశాలపై తహశీల్దార్ వివరణ ఇచ్చారు నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం తహసీల్దార్ ప్రారంభించారు అనంతరం 3 వ విడత రుణమాఫీ అందని లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్జీ ద్వారా వ్రాసి ఇచ్చినట్లైతే జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు అల్లూరు గ్రామంలో తహశీల్దార్ పాల్గొనగా మాయలూరు గ్రామంలో యమ్ డి ఓ మహేష్ కుమార్ గ్రామ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు సర్పంచులు గ్రామ సేవకులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఆటల పోటీలు

మహానంది, జనవరి 02,మనంన్యూస్: జన్మ భూమి కార్యక్రమం సందర్బంఘా అంగన్వాడీ చిన్నారులకుఆటల పోటీలను నిర్వహించినట్లు పంచాయితీ సెక్రటరీ సాయి రేణుక తెలిపారు. మంగళవారం బుక్కాపురం లోని అంగన్వాడీ సెంటర్ 2లో చిన్నారులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు చివరి రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కళావతి, ఉమాదేవి,కవిత తదితరులు పాల్గొన్నారు.

5వ విడత జన్మభూమి కార్యక్రమం ప్రారంభం



ఎమ్మిగనూరు అర్బన్ 2 (మనం న్యూస్): ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం ఉద యం 1,2 వార్డులో జన్మభూమి కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ సాయ సరస్వతి ప్రారంభించారు. మొద ట ప్రతిజ్ఞను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్రాంతి కానుకలను అందజేశారు. చంద్రన్న బీమా ప థకాలను 8మందికి పంచారు. అమృత ఆహారం 5కేజీలు అంగన్‌వాడీ సెంటర్లలో పంపిణీ చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులను మంజూరు అయినవి మాత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయ శివశంకర్, నాగేశప్ప, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం వెళుతూ వృద్ధుడి మృతి

గూడూరు, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని బూడిదపాడు గ్రామంలో తన పింఛన్ కోసం వెళుతూహ రిజన యాకోబ్(68) అనే వృద్దుడు కింద పడి మృతి చెందాడు. మంగళవారం సామాజిక భద్రత పింఛన్ పంపిణీ జనవరి 2న ప్రారంభం కాగా పింఛన్ తీసుకునేందుకు సమీపంలోని పంచాయితీ కార్యాలయానికి వెళుతుండగా ఒక్క సారి కుప్ప కూలిపోగ స్థానిక సహాయంతో కర్నూలు ప్రభుత్వ వైధ్యాశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతినికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. అర్థిక పరిస్థితుల కారణంగా బెంగ పెట్టుకొని మృతి చెందారని కుటుంబ సభ్యులు పెర్కొన్నారు.

టిప్పర్ ఆటో ఢీ

ఎమ్మిగనూరు అర్బన్2(మనంన్యూస్) : ఎమ్మిగనూరు పట్టణ శివారులోని మంత్రాలయం రోడ్డులో శివమూర్తి పత్తిమిల్లు దగ్గర టిప్పర్ ఢీ ఆటోను ఢీకొట్టడం జరిగింది. ఆటో పత్తి మిల్లులో నుంచి బయటకు వస్తుండగా అక్కడ నుంచి వస్తున్న లారీ తగలడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి, డ్రైవర్‌కు చెయ్యి విరిగింది. వీరిని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించాలి.తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయం





సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి



స్కాలర్ షిప్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

- అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, గృహాలు మంజూరు చేయిస్తాం
- ప్రారంభమైన 5వ విడత జన్మభూమి-మా ఊరు
- విద్యార్థులకు స్కాలర్ షిప్ లు మంజూరు

కోసిగి, జనవరి 02, మనం న్యూస్ : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మలు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం కోసిగి మండలంలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రారంభమైంది. ఇంఛార్జి తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి బృందం దుద్ది గ్రామంలో,ఎంపీడీఓ వరలక్ష్మి బృందం చిర్తనకల్ గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. దుద్ది గ్రామమంలోని కార్య క్రమానికి టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఫుడ్ కమీషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ లు ముఖ్య అతిథులుగా హాజరై దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. అలాగే చిర్తనకల్ గ్రామంలోని కార్యక్రమానికి నోడల్ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి అతిథిగా విచ్చేసి కార్యక్ర మాన్ని మొదలెట్టారు. అనంతరం నాయకులు, అధికారులు మాట్లాడారు. కోసిగి మండలానికి 1326 రేషన్ కార్డులు, 536 పింఛన్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. అలాగే 9వ తరగతి నుండి ఇటర్మీ డియట్ వరకు, ఐటీఐ చదువుచున్న విద్యార్థులకు స్కాలర్ షిప్ లను కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ క్రమంలో భాగంగా దుద్ది గ్రామ పంచాయితీకి 69 రేషన్ కార్డులు, 18 పింఛన్లు వచ్చాయని వారు చెప్పారు. అర్హులైన వారంద రికీ సంక్షేమ పథకాలు అందేటట్లు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మంజూ రైన స్కాలర్ షిప్ పత్రాలు, సంక్రాంతి కానుకలను అతిథులు అందజేశారు. అలాగే చిర్తనకల్ గ్రామంలో నోడల్ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి మంజూరైన సంక్షేమ పథకాలను అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సంజీవ రాయుడు, ఇంజనీర్లు రమణ, అనుమంతు, రవీంద్ర, ఈఓపీఆర్డీ అయ్యన్న, ఉపా. ది, వెలుగు సిబ్బంది, రెవెన్యూ, పంచాయితీ, అంగన్ వాడీ సిబ్బంది, వైద్య సిబ్బందితో పాటు సర్పంచులు రామలింగమ్మ, శివ లింగమ్మ, ముత్తురెడ్డి, నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, మారెప్ప, చౌలహల్లి సర్పంచ్ చావిడి వెంకటేష్, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

బిరవోలుగ్రామంలో జన్మభూమి కార్యక్రమం

- సుజల శుద్ధ నీటి ప్లాంట్ పున ప్రారంభం
- 20లక్షల సి.సి.రోడ్డు ప్రారంభం





బనగానపల్లె(రూరల్), జనవరి,02,మనం న్యూస్: బనగానపల్లె మండలంలోని బిరవోలు గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని బనగానపల్లె శాసన సభ్యుడు బి.సి.జనార్ధన రెడ్డి, పలు శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా ఎమ్మెల్యే బిసి మాట్లాడుతూ. ఈరోజు బిరావోలు గ్రామంలో 25లక్షల ప్రభుత్వ నిధులతో సి సి రోడ్డు నిర్మించడం జరిగింది. ఇంక ఇదే ఊరిలో ఎక్కడ కూడా మట్టి రోడ్డు కనిపించకుండా ఇంకా ప్రభుత్వ నిధులను 75 లక్షలతో సి సి రొడ్డులను సంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈదే బాగంగా తమ సొంతనిధుల 3.5లక్షల ఖర్చుతో పునరుద్దరించారు.ఇంకా అంగన్వాడీ సెంటర్ ను గ్రామపంచాయతీ కార్యాలయం వచ్చే తట్టుగా ప్రభుత్వ దృష్టికి తీసుకవెల్లుతానని గ్రామప్రజలకు చెప్పారు.ప్రతి పొదుపు మహిళకు పసుపు కుంకుమల క్రింద ప్రభుత్వం వారి అకౌంట్లుకు పంపడం జరిగింది.

మిగతా రూ.4000,వారి అకౌంట్ల కు పంపడం జరిగింది. ప్రభుత్వం ఈచిన్న ఈమా ట తప్పదు అని చెప్పారు.ఇంకా ఈ ఉరి గ్రామా ప్రజలకు అర్హులైన వారందరికీ, పరిశీలించి, ఎన్.టి.ర్.గృహాలు,పింక్షన్లు.మంజూరు చేయాలని స్పెషల్ ఆఫీసర్స్‌ను కోరారు. ఏ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు,మల్లు.వెంకటరెడ్డి,కె.గురెడ్డి,చిరంజీవి,సర్పంచు ఈశ్వరమ్మ, వెంకటరెడ్డి,ఎం.ర్.ఓ నూకరాజు, స్పెషల్ ఆఫీసర్ సోమశేఖర్,పలుకురు అంబాల రామకృష్ణారెడ్డి,ప్రభాకరెడ్డి, జన్మభూమి కమిటీ మెంబెర్ గగ్గర రమణ మంగలి బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



దేవనకొండ జనవరి 02 మనం న్యూస్ : ఈ నెల 4వ తేదీన ఆస్పరి మండలంలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి శెట్టి మండల కార్యదర్శి నర్సారావ్ పట్టణ కార్యదర్శి శేఖర్ పిలుపునిచ్చారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 4సంవత్సరాలు ముగుస్తున్నప్పటికీ చేసిన వాగ్దానాలను విస్మరించి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం రాజధాని నిర్మాణం పనులలో నిమగ్నమై ఇతర ప్రాంతాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరంతరం కరువుకు గురవుతున్న కర్నూలు జిల్లాను సమగ్ర అభివృద్ధి చేసి పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్ని పరిగణనలోకి తీసుకొని 4వ తేదీన రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ పి.రామచంద్రయ్య జిల్లా కార్యదర్శి రామాంజనేయులు పాల్గొంటున్నారని తెలిపారు. కాబట్టి ప్రతి కార్యకర్త పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్ జనార్ధన్ సుల్తాన్ నెట్టేకల్ వెంకటేష్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల గ్రామ బహిష్కరణ హేయమైన చర్య

- **కారణమైన అగ్రవర్ణ పెత్తందార్లను అరెస్టు చేయాలి**
- **కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ డిమాండు**

మంత్రాలయం ప్రతినిధి జనవరి02 (మనం న్యూస్): జిల్లాలోని రుద్రవరం మండలానికి చెందిన నక్కలదిన్నె గ్రామానికి చెందిన దళితులను గ్రామం నుంచి బహిష్కరించడం హేయమైన చర్యగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ అవర్ణించారు. ఈ మేరకు మంత్రాలయంలో రాఘవేంద్ర సర్కిల్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజ్ ధర్నాను ఉద్దేశించి మాటాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా దళితులపై దాడులు, గ్రామ బహిష్కరణలు తగ్గలేదన్నారు. నక్కలదిన్నె గ్రామంలో దళితులు అగ్రవర్ణాల శవాలకు గుంతలు తవ్వడం లేదని దురుద్దేశ్యపూర్వకంగా దళితులపై దాడులకు పాల్పడటం సంస్కారం కాదన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రాలను కోరుకుంటున్నారని ఇది తప్పు కాదన్నారు. సమస్య ఏదైనా ఉంటే అంతా కూర్చొని మాట్లాడుకోవడం వల్ల సమసిపోతాయని అంతేగాని గ్రామ బహిష్కరణకు పాల్పడటం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ దురాగతంపై జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి రుద్రవరం గ్రామంలోని దళితులపై గ్రామ బహిష్కరణ విధించిన అగ్రవర్ణ కులాలకు చెందిన వారిని అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని జయరాజ్ డిమాండు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, అనిల్, శాంతిరాజ్, లింగయ్య, ఆనందు, విజయ్, స్వామిదాసు తదితరులు పాల్గొనారు.



మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్లో ధర్నా చేస్తున్న కేవీపీఎస్

అగ్నిప్రమాద బాధితుడికి ఆర్థిక చేయూత




మంత్రాలయం ప్రతినిధి జనవరి02(మనంన్యూస్) : మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గత శుక్రవారం ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన చాకలి రమేష్ గుడిసె దగ్ధమైన విషయం తెలిసిందే. రమేష్ గుడిసెలో ఉన్న లక్షన్నర విలువ చేసే 30 క్వాంటాళ్ల పత్తి కాలిపోయింది. అదే విధంగా గుడుసె పక్కనే వేసుకొన్న రు 20 వేల విలువ చేసే వరిగడ్డి దగ్ధమైంది. వీటికి తోడు గుడిసె, గుడిసెలో ఉన్న ఆహార ధాన్యాలు, వస్తు సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి.

దీనిపై స్పందించిన టీడీపీ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆయన సోదరుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి స్పందించారు. మంగళవారం ఉదయం శ్రీనివాసరెడ్డి రచ్చుమర్రి గ్రామానికి చేరుకొని బాధిత చాకలి రమేష్కు రు 10 వేల నగదు, 50 కిలోల బియ్యం ఉచితంగా అందజేసిన తర్వాత రమేష్తో మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహాన్ని కూడా మంజూరు చేయిస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో మాలపల్లి సర్పంచు చావిడి వెంకటేష్, నరసింహులు, రామయ్య, తిమ్మప్ప, శ్రీనివాసులు, ఎర్రన్న, జెట్టి వీరేష్, జెట్టి నరసింహులు, గోవింద్‌గౌడు, వెంకట్రాముడు, ఉశేని, హనుమంతప్ప, కుర్వ మల్లయ్య, డీలరు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో అధికారుల సహాయ నిరాకరణ



మంత్రాలయం ప్రతినిధి జనవరి02 (మనం న్యూస్) : డబ్బు ఇంట్లో ఉంటే దొంగలు ఎత్తుకుపోయే ప్రమాదం ఉందని ఈ కారణంగా డబ్బును భద్రంగా బ్యాంకు అకౌంటులో పెట్టుకో వాలని సాక్షాత్తు జిల్లా ఎస్పీ పేర్కొని రోజులు గడవక ముందేఎస్‌బీఐ అకౌంటులో ఉన్న రు 10 వేలు మాయమైన ఘటన మంత్రాలయంలో చోటు చేసుకొంది. వివరాలలోకి వెళ్లితే.... నందవరం మండల పరిధిలోని నదీ కైరవాడి గ్రామానికి చెందిన రామలింగప్ప మంత్రాలయంలోని ఎస్‌బీఐ బ్రాంచ్‌లో అకౌంటు ఏర్పాటు చేసుకొన్నాడు. బ్యాంకు అకౌంటులో రు 24,811.59 ఉండగా గత నెల 16వ తేదీన రామలింగప్ప ఏటీఎం ద్వారా రు 4 వేలు డ్రా చేశాడు. బ్యాంకులో ఇంకా రు 20,811.59 ఉన్నాయి. ఆ తర్వాత 17వ తేదీన డబ్బు అవసరమై మంత్రాలయంలోని సిండికేట్ బ్యాంకు ఏటీఎం సెంటరులో రు 20,000 డ్రా చేసేందుకు ప్రయత్నించగా అకౌంటులో రు 10,811.59 మాత్రమే ఉన్నట్లు తెలియడంతో ఉన్నది కూడా పోతుందని భావించిన రామలింగప్ప వెంటనే సిండికేట్ బ్యాంకులో విచారాంచగా అక్కడి సిబ్బంది స్టేట్‌బ్యాంకులో విచారించమని చెప్పినట్లు బాధితుడు వివరించాడు. తీరా మంత్రాలయంలోని స్టేట్ బ్యాంకు మేనేజరు, సిబ్బంది సహకరించలేదని రామలింగప్ప తెలిపారు. 16 రోజులుగా దీనిపై ఎస్‌బీఐ మేనేజరు దీనిపై స్పందించడం లేదని ఆయన ఆవేధన వ్యక్తం చేశాడు. మంగళవారం కూడా ఎస్‌బీఐ మేనేజరు బుధవారం వచ్చి అకౌంటెంటును కలిసి ఫిర్యాదు చేయమని చెప్ప డం జరి గిందని రామలింగప్ప వివరించారు. బ్యాంకు ల్లో కూ డా ఖా తాదారుల డ బ్బుకు గ్యారం టీ లేకపోతే ఖాతా దారులకు బ్యాం కులపై నమ్మకం పోతుందని రామలింగప్ప ఆవే ధన వ్యక్తం చే శాడు.



టీఏఆర్ఎల్ పై సమీక్ష



మాట్లాడుతున్న అకడమిక్ కో ఆర్డినేటర్

ప్యాపిలి, జనవరి 02, మనంన్యూస్ ః ప్యా పిలి మండలం కిం దిగే రి ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మౌలాలి అధ్యక్షతన టీఏఆర్ ఎ ల్ కార్యక్రమ అమలు, గ్రేడింగ్, గ్రూ్ఎల వారీగా విద్యార్థుల ను కూర్చో బెట్టడం తది తర అంశా లపై సమీక్ష సమా వేశ ంలో క్లస్టర్ అక డమి క్ కో ఆర్డినేటర్ అబ్దుల్ లతీఫ్ సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు షకూర్ హుస్సేన్,సుధాకర్, ప్రభావతి పాల్గొన్నారు.

బాలురు ఉన్నతపాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

ప్యాపిలి, జనవరి 02, మనం న్యూస్ ః మండల కేంద్ర ప్యాపిలిలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సంవత్సరం 10 వతరగతి పరీక్ష ఫలితాలలో 100 వాతం ఉత్తీర్ణుల శాతంగా ముందుకు సాగుతామని, విద్యార్థులు కూడా తమకు సహకరిస్తామన అకాంక్షను ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.

ఈ వేడుకలలో బాలుర ఉన్న పాఠశాల హెచ్ఎం చంద్ర నిలమ్మ, ఉపాధ్యాయులు శుదా పరిమల, లక్ష్మీదేవి, షాయిదా, విశాలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



కేక్ కట్ చేస్తున్న కేఈ సత్య

కర్నూలు, జనవరి 02, మనంన్యూస్ ః జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని మహాలక్ష్మి కమ్యూనికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కేఈ.సత్య చెప్పారు. మంగళవారం నగరంలోని సిటికేబుల్ కార్యాలయంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేఈ సత్య మాట్లాడుతూ.. కరూనలు లోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావాలిసన పథకాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామి ఇచ్చారన్నారు. ఈ ఏడాది అర్హులైన జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్ రూంలు, ఉచిత విద్య అందేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటికేబుల్ మేనేజర్ ఎస్కే మహేష్, రామస్వామి, మధుసూధన్ రెడ్డి, ఆంజనేయులు, రాజు, ప్రసాద్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుత్రాగి వ్యక్తి మృతి



సి.బెళగల్ ,జనవరి 02 (మనం న్యూస్) : మండల కేంద్రం నుండి గోల్లలదొడ్డి , అల్వాల గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గం (ఊరు చివరగల దొడ్లు ఉన్న ప్రాంతం) లో కురువ మల్లేష్ అను వ్యక్తి పురుగుల మందు త్రాగి మృతిచెందినట్లు మండల యస్ఐ కె.శ్రీనివాసులు తెలిపారు. ఈయన అల్వాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. ఈయన గత కొంత కాలం నుండి తను తన భార్య పిల్లలు కలిసి హైదరాబాదుకు బ్రతకాడానికి వెళ్ళారు .అక్కడ కురువ మల్లేసుకు ఒక ఆక్సిడెండ్ జరుగడం వలన తన మతిస్థిమితం సరిగా లేనందున ఇంట్లో చెప్పకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగుతూ ఉండేవాడు అని ,మరియు ఇంట్లో కూడా కుటుంబీకులతో కొట్లాడి బయటికి వచ్చినట్లు సమాచారం .ఈయన మతి స్థిమితం సరిగా లేనందు వలన ఆయన పురుగుల మందు త్రాగి మరణించినట్లు సమాచారం . అని మండల యస్ఐ కె.శ్రీనివాసులు తెలిపారు. ఈయనకు బార్య ,కూతురు ఉనారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



గోడ పత్రికను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఆస్పరి, జనవరి 02, మనం న్యూస్ : ఈ నెల 10 11 12 తేదీ లలో ఆలూరు లో జరిగే జిల్లా మహాసభల గోడపత్రికలను స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ విడుదల చేశారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున పార్టీ సిపిఎం అని అన్నారు అత్యంత వెనకబడిన ప్రాంతాలు నియోజవర్గం అనే అభివృద్ధిలో వెనకబడి ఉందనే కావునా ఆలూరు నియోజకవర్గానికి గర్భవతి వేదావతి ప్రాజెక్టు నిర్మించి మరియు నగరాడోణ రిజర్వాయును నిర్మించాలని ముఖ్యదేశం అన్నారు. జీఅశ్రీశ్రీ మహాసభలకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుల రంగస్వామి మణిక్యప రంగన్న శేషాప్ప ప్రకాష్ రామానాయుడు తిమప్ప తదిరులు పాల్గొన్నారు.

వరిలో తగ్గిన దిగుబడులు ..!

- ఆందోళనలో అన్నదాతలు
- తెగుళ్ళ వల్లే దిగుబడులు తగ్గాయి
- మద్దతు ధరను కల్పించాలంటున్నా రైతులు



సిద్దప్ప,రైతు









హౌళగుంద,జనవరి0 2(మనంన్యూస్): వరి పంట సాగులో ఈ సారీ దిగుబడులు తగ్గుముఖం పట్టింది. దింతో అన్నదాతలు ఆందోళన చెందుతు న్నారు. తుంగభద్ర దిగువ కాలువ కింద మంటలం లోని సుళవాయి గ్రామం మొదలుకుని ఇంగళదహాళ్ గ్రామం వరకు కాలువ కింద రైతులు సోనామ సూరి, ఎర్రమల్లి,64,కల్చేరు,గంగా కావేరి తదితర రకాల వరి నాట్లు వేసి పంటలను సాగు చేశారు. ఎకరానికి రూ.25 నుండి రూ.30 వేల దాక కర్చు పెట్టారు. నారు మళ్లు మొదలుకుని వరి ధాన్యం ఇంటికి చేరే వరకు రైతులు కర్చులు పెట్టి కాయ కష్టాలు పడ్డారు. రైతు శ్రమించిన దానికి ఫలితం లేకుండా పోయింది. ఎందుకంటే పంటలకు సకాలంగా ఎరువులు వేసి పంట ఎదుగుదల,మొళకువలు పాటించినా..తెగుళ్ళ వల్లా బాగున్నా పంటలు దెబ్బ తినడంతో దిగుబడి రాలేకపోతుందని రైతులు తెలిపారు.పంటలకు ఎర్ర దోమ,తెల్ల దోమ,అగ్గి,వెరస్ తెగుళ్ళు అశించడం వల్లా ఈ సారీ కూడా వచ్చే దిగుబడి పూర్తీగా తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఎకరానికి 20 నుండి 25 బస్తాలు దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. కౌలు కింద సాగు చేసుకున్నా రైతుల పరిస్థితి దయాని యంగా మారింది. ఎకారా నికి 14 బస్తాల ప్రకారంగా సాగు చేశారు. దిగుబడి తగ్గ ముఖం పట్టడం వల్లా పోలందా రులకు కౌలు కింద వరి దాన్యం ఇవ్వడంతో మిగిలేది తక్కువ ధాన్యంతో కౌలు రైతులు నష్టాలు పాలవుతున్నారు. పెట్టిన పెటు బడులకు దిగుబడులు రాక వచ్చిన దిగుబడులకు గిట్టుబాటు ధరలు లేక కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

మండలంలో దాదాపు 20వేల ఎక రాలో రైతులు కాలువ కింద వరి పంటలను సాగు చేశారు.పెట్టినా పెట్టుబడులు రాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండిన పంటలకెనా కనీసం మద్దతు ధరలను కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుచు న్నారు. తెగుళ్ళ కారణంగా దిగుబడులు తగ్గాయి: సిద్దప్ప,రైతు,హౌళగుంద. వరి సాగు కంకిదశలో ఉన్నా తరుణంలో పంటకు అగ్గి, వెరెస్ తదితర తెగుళ్ళులు అశించడం వల్లా వచ్చే దిగుబడి తగ్గింది. పంట మొళకువలను ఎంత జాగ్ర త్తగా పాటించించిన వాతవరణ మార్పు కారణంగా తెలియని తెగుళ్ల పంటకు ఆశించడంతో ఎన్ని రకాల రసాయానిక మందును పిచ్చికారి చేసిన పంటలు గట్కెలేకపోతుంది. తెగుళ్ళ కారణంగా పంట దగుబ డి తగ్గింది.నారుమళ్ళ మొదలకుని పంటలు యం త్రాలతో కోయించి వచ్చిన దిగుబడిని ఇంటికి చేర్చే వరకు రూ.25 వేల దాక కర్చు వస్తుంది. పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. నష్టపోయాం. వరికి మద్దతు ధర కల్పించాలి: వెంకటేష్ రైతు సంఘం నాయకుడు,హౌళగుంద. రైతులు కాయ కష్టంతో పండించిన వరి పంటకు గిటుబాటు ధర లేకపో యింది. పంట సాగు కోసం ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీఠ వేస్తున్నట్లు చెబుతుంది గానీ అది ఆచరణంలో అమూలు కావడం లేదు. దేశానికి వెన్ను ముఖం అయిన రైతులు కష్టాలను చూసే వాళ్ళు కరువె య్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన వరి పంటకు కనీస మద్దతు ధరను కల్పించి నష్టపోయినా రైతులను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదరణ కరువు

- మొండి గోడలు, దెబ్బతిన్న తలుపులు
- చీకట్లో మగ్గుతున్న తరగతి గదులు
- మరమ్మత్తులకు రూ. కోట్లు ఖర్చు
- ఫలితం శూన్యం
- కనుమరుగుతున్న పేద ప్రతిభ విద్యార్థులు
- ప్రత్యేక చోరవ చూపాలంటూ గ్రామీణ విద్యార్థి తల్లిదండ్రులు



కర్నూలు ప్రతినిధి, మనంన్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం సైతం వెనుకబడి ఉంది. జిల్లాలో చాలా పాఠశాలలో మొండి గోడలు.. అపరిశుభ్రంగా ఉండే ఆవరణ.. దెబ్బతిన్న తలుపులు.. విద్యుత్తు సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్న గదులు.. ఇదీ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి.. ఫలితంగా రానురాను ఆదరణ తగ్గుతోంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించినా ప్రయోజనం శూన్యమే. చివరికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వ్కెపు మొగ్గుచూపాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కార్పొరేటు స్థాయిని తలపించేలా ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికిగాను రూ.కోట్లు కేటాయించింది.

జిల్లాలో 2016 యుడైస్ ప్రకారం 2,940 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 4 లక్షల మంది వరకు విద్యార్థులు చదువుకొంటున్నారు. చాలా విద్యాలయాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా అవసరమైన సమాచారాన్ని అధికారులు సేకరించారు. కచితత్వంగా తెలుసుకొనేందుకు సర్వశిక్షాభియాన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎంఈవో, సీఆర్పీలతో 2017 ఆక్టోబరు నెలలో మరోసారి విచారణ జరిపించారు.

పనుల వేగాన్ని బట్టి..

పాఠశాల భవన నిర్మాణాలు మొదలుకుని.. ఆవరణలోని మౌలిక వసతుల కల్పనకుగాను ప్రభుత్వం సమాచారం సేకరించింది. విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించేందుకు నిపుణుల సూచనలు తీసుకుంది. కొరతగా ఉన్న గ్రంథాలయాలు, తరగతి గదులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల ఛైర్లు, టేబుళ్లు, తాగునీరు, విద్యుత్తు, బయో ఫెన్సింగ్ తదితర సౌకర్యాలను కల్పించేందుకు ప్రైవేటు హైబ్రిడ్ సంస్థకు అప్పగించారు. వీటిల్లో అవసరాన్ని బట్టి మొదటి రెండు నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. అనంతరం విడతలవారీగా చేయాలి. ఇప్పటికే పాఠశాలల్లో నిర్దేశించిన సమాయానికి పనులు పూర్తిచేసే అనుభవం, సమర్థవంతమైన సంస్థల నుంచి ఆహ్వానించారు. నేషనల్ హైవేస్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) అమలులో మొదటగా 40 శాతం నిధులు చెల్లిస్తారు. పనుల్లో వేగం, పనితీరుపై ఆధారపడి మూడు వాయిదాల్లో స్థిర మొత్తం సూచించిన సమయంలోపు మిగిలిన 60 శాతం నిధులు చెల్లిస్తారు.

5 సంవత్సరాల వరకు నిర్వహణ :

అధికారులు సేకరించిన పనులను అవసరమైన నిర్మాణాలకుగాను ప్రభుత్వం జిల్లాకు రూ.298 కోట్లు కేటాయించింది. పర్యవేక్షణ బాధ్యతను హైబ్రిడ్ సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిర్మాణాలు చేపట్టినప్పటి నుంచి ఐదేళ్ల వరకు వాటి మరమ్మతుల బాధ్యతను కొనసాగించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో వీటి నిర్మాణాలతోపాటు నిర్వహణ బాధ్యత బాధ్యతలను సదరు సంస్థే భరిస్తుంది. వీటి కోసం ప్రత్యేకంగా సిబ్బంది ఉంటున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు పోటీగా ప్రభుత్వం ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ఈ సందరేంలో బోధన, మౌలిక వసతులకు సంబంధించి అవసరమైన సౌకర్యాలు పెంచితే ప్రజల మన్ననలు పొందే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెరుగుతుంది.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

రాగప్ప, ఎస్ఎస్ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బందితో పాఠశాలలో అవసరమైన పనులపై సర్వే చేయించాం. ప్రధానోపాధ్యాయుల నివేదికల ఆధారంగా ప్రభుత్వానికి రూ.332.69 కోట్లతో ప్రతిపాదనల పంపాం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇటీవల రూ.298 కోట్లు జిల్లాకు మంజూరు చేసింది. విద్యలో నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం ఈ నిధులు కేటాయించింది. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేస్తాం.

వైభవంగా అమ్మవార్ల రథోత్సవాలు



అంభాభవాని దేవి

పెద్దకడబూరు, జనవరి 02 (మనం న్యూస్):- మంగళవాయిద్యాలు, నంది కోళ్ల సేవలు, ఆశేషభక్తజన సందోహం నడుమ మండలపరిధిలోని చిన్న తుంభ ళంలో వెలసిన అంభాభవానీదేవి, హను మాపురంలో వెలసిన చేడేశ్వరిదేవి రథోత్స వాలు ఆయా గ్రామాల ప్రజలు మంగళ వారం సాయంత్రం అంగరంగా వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవా ర్లకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ వంటి విశేష పూజలను చేపట్టా రు. సాయంత్రం హనుమాపురంలో పూజారి చంద్రన్న ఇంటి నుంచి పూర్ణకుంభంతో రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవంపై ఉంచి రథోత్సవంను నిర్వహించా రు. అలాగే చిన్నతుంభళంలో ఢాకయ్యశెట్టి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం తిమ్మయ్య మఠం వరకు మహారథోత్సవంను లాగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు సీతా రామిరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జి తిక్కారెడ్డి, ఆయా పార్టీల నాయకులు పురుషోత్తంరెడ్డి, రమాకాంత రెడ్డి,రామ్మోహన్‌రెడ్డి, చిన్నతుంళభం సొసైటీ కార్యదర్శి నరసింహమూర్తి, హనుమాపురం ఈరన్న,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరునికి అన్నాభిషేకం



మహానంది, జనవరి2,మనంన్యూస్. మహానందీశ్వరుని అన్నాభిషేఖాన్ని ఘనం గా నిర్వహించారు. మంగళవారం మహా నందిలో వెలసిన స్వామి వారికి ఆరుద్రా నక్షత్రం సందర్భంగా ఆలయ వేదపండి తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించినారు. ఈ సందర్భంగా ఆలయ సూపర్డెంట్లు ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరలు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగ మల్లయ్య, శశిదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో దివ్యదర్శనం భక్తులు



మహానంది, జనవరి2,మనంన్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలో దివ్య దర్శనం భక్తులు పూజలు నిర్వహించారు. మంగళవారం కడపజిల్లా, వేముల మండలానికి చెందిన భక్తులు క్షేత్రానికివచ్చారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య వారికి శ్రీ కామేశ్వరిదేవి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనం చేయించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చి దిద్దాలి- ఎస్ఐ



బేతంచెర్ల, జనవరి 2,మనం న్యూస్ : బేతంచెర్ల పట్టణంలో ని హరిజన వాడాలోని యంపీయుపి పాఠశాల లో జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యస్ ఐ తిరుపాల్ నూతన సంవ త్సర వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సమాజానికి ఉపయోగ పడే విదంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. జాయ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సుధీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ జాయ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తామని, విద్యార్థులు చేయవల్సిందల్లా బాగా చదువుకొని తల్లిదండ్రులకీ, దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు చంద్రకళావతి, ఉపాధ్యాయులు తిరుమల దేవి, మంగమ్మ, రమాదేవి, రాజశేఖర్,ఫౌండేషన్ సభ్యులుజగదీష్, నవీన్, మహేష్,సచిన్ విద్యార్థిని, విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

నదీతీరంలో భక్తులకు సౌకర్యాలెక్కడ..?

- అంతర్జాతీయ క్షేత్రంలో స్వచ్ఛతకు చోటేదీ ...!



మంత్రాలయం ప్రతినిధి జనవరి02(మనంన్యూస్): మంత్రాలయం పుణ్యక్షేత్రం పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందం విలవిలలాడుతోంది. వనరులున్నా ఉపయోగిం చుకోలేని దౌర్భాగ్యం రాజ్యమేలుతోంది. ఎక్కడున్నా వెతికి మరీ పట్టుకుంటారు తప్ప ఆదాయ వనరులను పట్టుకుం టారు కానీ శ్రీరాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల కనీస సౌకర్యాల పరిష్కారానికి కృషిచేసిన దాఖలాలు లేవు. గత చరిత్ర విప్పితే తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలకు వెళ్లి ఎందరో భక్తులు అకాల మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లలు. స్నానం చేయడానికి వెళ్లిన భక్తులు ఎవ్వరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే మాకేటి సంంధం అంటూ చేతులు దులుపుకోవడం తప్ప అకాల మృత్యు నివారణపై ఆలోచించిన దాఖలాలు లేవు. పైగా నదిలో మృతి చెందితే మాకేమిటి సంబంధం అంటూ చాలా సార్లు కర్నాటక వాసులు గొడవ పడ్డ ఆనవాళ్లున్నాయి. దీనిపై ఇటు మఠం అధికారులు గానీ అటు ప్రభుత్వ అధికారులు గానీ స్పందిం చిన సంఘటనలు లేవనే చెప్పవచ్చు. అంతెందుకు కనీసం మలమూత్ర విసర్జనకు మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. మహిళా భక్తులు తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు చేసిన తర్వాత దుస్తులు మార్చుకొనేందుకు ఓ మోస్తరు దాపు కల్పించక పోవడం మరీ దారుణం. సభలు, సంతర్పణలు, సంభావనలు, అవార్డులు అంటూ యేటేటా లక్షల్లో ఖర్చు చేస్తున్న శ్రీమఠం ఈ అనవసర ఖర్చులు తగ్గించి నదీతీరంలో మహిళలకు, ఇతర భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రాకపోవడం బాధాకరం. భక్తులు మంత్రాలయంకు ఎందు కు వస్తున్నారన్న విషయాన్ని పరిగణలోకి తీసుకొంటే ఇక్కడ కొలువైన జగద్గురువు శ్రీరాఘవేంద్రయతీంద్రులను దర్శిం చుకొనేందుకు మాత్రమే వస్తారన్నది జగమెరిగిన సత్యం. చాలా దూరం నుంచి కార్లు, బస్సుల్లో గంటలు గంటలు ప్రయాణించి మంత్రాలయంకు చేరుకొంటారు. మంత్రాల యంకు రాగానే మూత్ర విసర్జనకు వెళ్లాంటే ఇటు బస్టాం డుకు లేదా అటు శ్రీమఠం ముందుకు వెళ్లాల్సివస్తోంది. మధ్యలో ఎక్కడా మూత్రశాలల నిర్మాణాలు లేవు. ఈ విషయం శ్రీమఠం అధికారులకు తెలియందికాదు. అయినా వారు స్పందించక పోవడం ఆశ్చర్యకరం. విరాళాల రూపంలో, కానుకల రూపంలో భక్తులు ఇచ్చే సొమ్మును భక్తుల సౌకర్యార్థం ఖర్చు చేయడానికి కూడా మఠం అధికారులకు మనసొప్పదు మరి. గతంలో దేశ, విదేశాల్లో ఉన్న శ్రీరాఘవేంద్రస్వామి భక్తులు తమ విరాళాలను చెక్కులు, డీడీలల రూపంలోనో లేక స్వయంగా మంత్రాల యంకు వచ్చి నగదు రూపంలోనో ఇచ్చేవారు. కానీ రాను రాను మంత్రాలయంలో కొత్తగా శ్రీమఠంకు విరాళాలు సేకరించేందుకు కొందరు దళారీలుగా మారి భక్తులుండే ప్రాంతాలకు వెళ్లి విరాళాలను సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా సేకరించిన డబ్బులో దళారీల వాటా ఎంతో ఆరాఘవేంద్రులకే తెలియాలిమని. కనీసం మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు అయినా మంత్రాల యంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయగలిగితే ఇక్కడికి వచ్చే భక్తులు సంఖ్య పెరిగే అవకాశాలుంటాయని చెప్పవచ్చు. కనీసం స్వచ్ఛ మంత్రాలయంలో భాగంగానైనా భక్తుల ఇక్కట్లు తీరుతాయని ఆశించినా అది కూడా ముచ్చటగా సభలు, సమావేశాలకు పరిమితమైంది. మంత్రాలయం ఎప్పుడు మారుతుందో ఆ శ్రీరాఘవేంద్ర యతీంద్ర సద్గురువులకే ఎరుక.

ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు

- జడ్పీ చైర్మెన్ మల్లెల రాజశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మెన్ మల్లెల రాజశేఖర్

పగిడాల, జనవరి 02, మనంన్యూస్ : ప్రజల వద్దకే ప్రభుత్వ పథ కాలు తీసుకురావాలనే ఉద్దేశంతో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జడ్పీ చైర్మెన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.ఘణపురం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అధితిగా నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాశీద్రా,శివనందరెడ్డిగారు,జిల్లాపరిషత్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్ హాజరయ్యారు.జన్మభూమి కార్యక్రమంలో మాంద్రా,శివనందరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రోగ్రాం జన్మభూమి కార్యక్రమం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలను ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనలో ఈకార్యక్రమన్నీ చేపట్టారని తెలిపారు. అలాగే ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూతిరుగకుండా,ప్రజాలవద్దకే ప్రభుత్వ పథకాలు రావాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని తాలపెట్టినట్టు తెలిపారు. ప్రజలు,ముఖ్యశీగా మహిళలు ఆర్థికంగా నెలకు పదివేల రూపాయలు సంపాదించే విదంగా సాధికారమిత్ర ద్వారా కుటుంబాలు దత్తత తీసుకుని ప్రజాసమస్యలపై నిత్యము కృషిచేసేందుకు గొప్పా ప్రణాళికను రూపొందించామని చెప్పారు. రైతులకు లాభసాటిగా వ్యవసాయ ఉండాలనే సంకల్పంతో అధునాతన యంత్రాలతో తక్కువ సమయంలో ఎక్కువగా సేద్యాన్ని చేసేందుకు రైతురథం క్రింద ట్రాక్టర్లను రైతు లకు అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ యావత్ భారతదేశంలో ఏప్రభుత్వం చేయని పనులను చంద్రబాబు నాయుడుగారు చేస్తున్నారని తెలిపారు.త్వరలోనే మననాయకుడు చంద్రబాబు నాయుడు గారు మూడోవిడతగా రైతులకు రుణమాఫీ చేస్తున్నారని చెప్పారు.ఎల్లప్పుడూ రైతులకోసం,వారి సంక్షేమం కోసం, మహిళ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. పేదవారికి భరోసా కల్పించేందుకు చంద్రన్న భీమా పథకాన్ని ప్రవేశ పెట్టినరని తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలు అందించినా ఘనత చంరాబాబుదే అన్నారు.పేదలకు ఇళ్లు, పెన్షన్లు, భూమికొనుగోలు పథకాలు,విదేశాల్లో విద్యను చదివేవారికి పదిలక్షల రూపాయల ఆర్టికసహయం అందిస్తున్నారని తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని కపడలేనే ఉద్దేశ్యంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం 15000 వేల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్పార్టీ పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి పనులు మానాయకుడు ముడుసంవత్సరాలలో చేసి చూపించడాని తెలిపారు. నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి మాట్లాడుతు జన్మభూమి కార్యక్రమంలో పేదప్రజల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సబ్సిడీపై పనిముట్లు,పంట నష్టాలు ఇలా ఎన్నో పథకాలు అమలు చేసిందని అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం,భరోసాను కల్పించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ విజయలక్ష్మి,వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి,వెలుగు ఏపి యం ఆయ్యమ్మ, ఉపాధిహామీ ఎపిఓ జయంతి, గవర్నమెంట్ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, హోమియోపతి డాక్టర్ గౌసియాభాను, పశువైద్యాధికారి సాయినాథ్ రెడ్డి, మండల విద్యాధికారి సుభాన్, పంచాయతీ రాజ్ ఇంజనీర్ వేంకటేశ్వర్లు, నీటిపారుదల ఇంజనీర్ జ్యోతిబాయ్, ఐసీడీఎస్ సూపర్ వైజార్ వరలక్ష్మి, స్థానిక సర్పంచ్,వెలుగు సీసీలు ఆంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

10
మనం మార్గం
బుధవారం
3 | జనవరి
2018
www.manamnews.com



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగంలోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పోరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్‌ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీఐపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనిజులా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టుండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these
2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal
3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai
4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat
5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan
6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines
7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer
8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur
9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia
10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane
12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha
13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France
14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador
15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these
16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada
17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these
18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**

Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**

Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.
2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village
3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood
4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport
5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?
6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

ముందున్నాయి మరెన్నో మంచి రోజులు

- **స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబరు కృష్ణమ్మ**



మంత్రాలయం ప్రతినిధి జనవరి02 (మనంన్యూస్): ముందున్నాయి మరెన్నో మంచి రోజులంటూ స్టేట్ ఫుడ్ కమీషన్ మెంబరు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమే మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు క్రిస్మస్ కానుకలను, సంక్రాంతి కానుకలను అందజేయడం జరుగుతోందన్నారు. అపార అనుభవం ఉన్న పాలనాధక్షతతో చంద్రబాబు నేతృత్వంలో ఆర్థికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి చంద్రబాబు ఆధ్యుడన్నారామె. రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్లు, చౌకదుకాణాలు, మధ్యాహ్న భోజన పథకం, ఆహార భద్రత, తూనికలుకొలతలు ఈ ఐదింటిలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టేట్ ఫుడ్ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ కమీషన్‌లో మెంబరుగా తనను నియమించడం జరిగిందన్నారు. పైన కనబరచిన ఐదు శాఖల్లో ఎక్కడ అక్రమాలు చోటు చేసుకొన్నా ప్రజలు వెంటనే 1100 టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాదు చేయాలని కృష్ణమ్మ కోరారు. పై ఐదు శాఖల్లో ఎవ్వరైనా నష్టపోతే ఆ నష్టాన్ని ఆ శాఖ అధికారుల నుంచి వసూలు చేసి బాధితులకు ఇవ్వడం జరుగుతుందని స్టేట్ ఫుడ్ కమీషన్ మెంబరు వివరించారు. గ్రామాల్లో ప్రజలు ఎల్లపుడూ అప్రమత్తంగా ఉంటే ఎక్కడా మోసపోయే అవకాశం ఉండదని కృష్ణమ్మ అన్నారు. కార్యక్రమంలో మంత్రాలయం ఎంపీడీఓ మధుసూధనరెడ్డి, ఇంచార్జి ఏఎస్ఓ రామాంజినేయరెడ్డి, సీఎస్‌డీటీ రమణబాబు, చిలకలడోణ గ్రామం టీడీపీ నాయకులు హనుమంతు, నాయకులు, డీలర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్మభూమి ద్వారా సమస్యలు పరిష్కారం



దేవనకొండ జనవరి 02 మనం న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన జన్మభూమి ద్వారా గ్రామాలలోని సమస్యలు పరిష్కారమవుతాయని స్పెషల్ కలెక్టర్ తిప్పేనాయక్ జిల్లా పంచాయతీ అధికారి పార్వతమ్మ తెలిపారు.మంగళవారం మండల ఫరిదిలోని అలారుదిన్నె గ్రామంలో యంపిడిఒ టీం వెలమకూరు గ్రామంలో తహశీల్దార్ టీం పాల్గొని ఆయా గ్రామాల సర్పంచ్ ఆధ్వర్యంలో జన్మభూమిమా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిషగకరించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం కుటుంబ వికాసానికి పదిహేను అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని అర్హులైన వారందరికి పెన్షన్స్ రెషన్ కార్డులు చంద్రన్న భీమా విధ్య విద్యుత్ జీవన భద్రత ఆహార భద్రత దీపం పథకం ఆత్మ గౌరవం మంచి నీటి భద్రత గృహ భద్రత ఇంటింట పశు సంపద ఉపాధి ఉద్యోగ భద్రత సమాచార సాంకేతిక విజ్ఞానం వంటి అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారి కుటుంబాలకు అందిస్తామన్నారు.

జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామాలలో ప్రజలకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.మరియు పశు వైద్య శిభిరం ఏర్పాటు చేసి పశువులకు వెద్యంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.కాబట్టి గ్రామాలలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా మీ గ్రామాకు వచ్చిన ఆయా టీం అధికారులకు విన్నవించుకోవాలన్నారు. ప్రస్థుతం ప్రభుత్వం గృహాలు తెల్ల రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్స్ మంజూరు చేస్తుందని అలాగే గ్రామాలలో ఏమైనా సమస్యలున్నచో అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9వ తేదీన మంత్రాలయంలో సీపీఐ 2వ మహాసభ

- **భీమలింగప్ప, వ్యవసాయ సంఘం రాష్ట్ర నాయకులు**

మంత్రాలయం ప్రతినిధి జనవరి02 (మనంన్యూస్): ఈ నెల 9వ తేదీన మంత్రాలయంలో సీపీఐ 2వ మహాసభను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ సంఘం రాష్ట్ర నాయకులు భీమలింగప్ప పేర్కొన్నారు. సీపీఐ పార్టీ అనుబంధ పార్టీలు, పార్టీ అభిమానులు, సానుభూతిపరులు 9వ తేదీన జరిగే సీపీఐ 2వ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కష్టజీవులు, రైతుకూలీల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయు పార్టీ సీపీఐ అన్నారు. 9వ తేదీన 2వ మహాసభలకు రాష్ట్ర సీపీఐ నాయకులు వస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం దుకాణాలు రోజు రోజుకు అధికమౌతున్నాయని ఆమె పేర్కొన్నారు. మద్యం దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతోందన్నారు.

మద్యపానంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఎందరో అభాగ్యులు ప్రమాదాలకు గురై నూరేళ్ల జీవితాలను కోల్పోతున్నారని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్థుత పాలకులకు ఆదాయం తప్ప ప్రజల ప్రాణాలతో పనిలేదన్నారు. అదే విధంగా రాష్ట్రంలో మహిళలపై వేధింపులు అధికమౌతున్నాయని అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి, మంత్రాలయం నియోజకవర్గంలోని మండలలాల కార్యదర్శులు యల్లప్ప, హనుమంతు, గోపాల్, ఈరన్న, మహిళా సమాఖ్య కన్వీనర్ నూర్జాబేగం, కొండయ్య, ఏఐటీయూసీ కార్యదర్శి నాగప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి..మన ఊరు కార్యక్రమంలో గ్రామ సమస్యలు పరిష్కారం

ఆలూరు జనవరి,02.మనంన్యూస్ ః జన్మభూమి మన ఊరు కార్యక్రమం ద్వారా గ్రామ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. మంగళవారం ఆలూరు మండల పరిధిలోని హత్తిబెలగళ్ గ్రామంలో తహశీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మభూమి మన ఊరు కార్యక్రమానికి వారు ప్రత్యేక పరిశీలకులుగా వచ్చారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో పెన్సన్‌లురాని వారు దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు అండగా ఉండడానికి వృద్దులకు, వితంతువులకు 200 నుండి వెయ్యి రూపాయలు దాక పెన్సన్ అందించారని వికలాంగులకు 1500 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. ఇంకా గ్రామాలకు అధికారులును పంపి గ్రామ ప్రజల సమస్యలను వినతి రూపంలో స్వీకరించి వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందచేస్తారని కొన్ని సమస్యలను అధికారులు ఇక్కడికిక్కడే పరిష్కారంచేయడానికి వీలుంటుందని అన్నారు. పాస్‌బుక్కులు ఆన్‌లైరన్ అడంగల్ తదితర వాటిని మండల అధికారులు అక్కడే పరిష్కార మార్గం చూపుతారని అన్నారు.

3కొట్లకు టోపి పెట్టిన చీటీల వ్యాపారి

- **48మంది బాదితులు పోలీసులకు ఫిర్యాదు**

నందికొట్కూరు.2 మనంన్యూస్: ఐపిలు పెట్టివిఐపి తిరుగుడం ఇటివలె కాలంలో ఎక్కువైంది, ముందుగా కొన్ని సంవత్సరాలు నమ్మకంగా వ్యాపారం చేస్తూ చీటిలు నడుపుతు అందరిని మంచి చేసుకొని కొట్లరుపాయలు వెనుక వేసుకొని గుట్టుచప్పుడు కాకుండా ఆస్తులు పిల్లలు,భార్య,బందులపేరున పెట్టి కొట్ల రుపాయలకు ఐపిలు పెట్టి విఐపిలుగా తిరుగుతున్నరు పట్ణనికి చెందిన పాపిరెడ్డి అనే చీటిల వ్యాపారి లక్షల రుపాయలు చీటిలు వేసి సూమారు 3కొట్లకు ఐపి పెట్టడంతో బాదితులు లబోదిబో అంటున్నరు అయితే ఇందలోఎక్కవశాతం మహిళలే తమభర్తలకు తెలియకుండా చీటిలు వేసి తిరిగి అతనికే ఎక్కువ వడ్డికి ఇచ్చినట్లు తెలిసింది. కొంతమంది మహిళలు 5నుండి 20లక్షల రుపాయలు చీటిలు ,నగదు వడ్డికి ఇచ్చి మెసపోయారు విరిఅందరికి నోటిస్‌లు వచ్చినట్లు బాదితులు తెలిపారు. అయితే కర్నూల్ చెక్‌పోస్టుదగ్గర బోజనం టెల్ పెట్టినష్ట పోయానని అలాగే ,పోలం కౌలుకుతీసకొని సేద్యం చేయడంవల్ల , చీటిలు ఎత్తుకున్నవారుకట్టకపోవడంవల్లనే ఆర్థికంగా నష్టపోయనని పాపిరెడ్డి నోటిస్‌లో పేర్కోన్నాడు. ఇటివలె కాలంలోఇంత పెద్ద మెత్తంలో ఐపి పెట్టడం చర్చనీయంగా మారింది. అయితే చాలమందికి ఇవ్వవలసిన అప్పును తక్కుచూపించాడు. నోటిస్‌లో మాత్రం కొటి 30లక్షలకుమాత్రమే ఇచ్చాడు. ఈమేరకు పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిసింది.

మూడు ఎకరాల జొన్న పంట దగ్ధం

- **భాదితుడిని ప్రభుత్వం ఆదుకోవాలన్న సిపిఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు**

ఆలూరు జనవరి,02.మనంన్యూస్ ః ఆలూరు పట్టణంలో కోయనగర్‌లో నివాసం ఉండే వన్నూరప్ప హత్తి బెలగల్ గ్రామ పరిధిలోని పొలాన్ని కౌలుకు తీసుకొని మూడు ఎకరాలు జొన్న పంట వేశాడు. వేసిన పంటను ఇటీవల రెండు రోజుల క్రితం కోసి పెట్టాడు. మంగళవారం పొలంలో పనులు ముగించుకొని భార్య భర్తలు ఇంటికి వెళ్లారు. వారు వెళ్లిన అనంతరం ఎవరో పొలం పక్కనున్న బీడు పొలంలో ఎండు గడ్డికి నిప్పు పెట్టారు.దీంతో గాలికి ఆ నిప్పులు పొలం వరకు వ్యాపించాయి. చుట్టు పక్కల రైతులు గమనించి వన్నూరప్పకు సమాచారం అందించారు. వన్నూరప్ప పొలానికి చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కోసి వేసిన జొన్నపంట కలిబూడిదయ్యింది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, మండల కార్యదర్శి మునిస్వామి, భూపేష్‌లు వన్నూరప్ప పొలానికి వెళ్లి కాలిబూడిదయిన పంటనుచూసి చలించిపోయారు.ఇంకో వారం రోజుల్లో చేతికిరావాల్సిన పంట కాలిబూడిదకావడంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో ఎండు గడ్డికి పెట్టిన నిప్పు వల్ల మూడు ఎకరాల జొన్న పంట పూర్తిగా కాలి బూడిదయిందని రైతు వన్నూరప్ప కౌలుకు తీసుకొని పంటను సాగు చేస్తున్నారని తీరా వర్షాలు బాగా వచ్చి పంట చేతికందేసరికి దేవుడు అగ్గి రూపంలో వచ్చి పంటను నాశనం చేశారని కావున ప్రభుత్వం వన్నూరప్పను ఆదుకోవాలని కాలి బూడిదయిన పంటకు ఎకరాకు 15 వేల నుండి 20 వేల వరకు నష్ట పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి.. రైతు వన్నూరప్ప.

గత రెండేళ్లు కరువు వల్ల పంటలు పండలేదని కాని ఈఏడాది సకాలంలో వర్షాలు కురియడంతో పంటలు కొంత వరకు బాగా పండాయని కాని పంటను కోసి ఎండడానికి పొలంలో ఉంచామని తీరా మరో రెండు రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో అగ్నికి ఆహుతయ్యిందని కౌలుకు సాగుచేసుకొని వేల రూపాయలు పెట్టుబడి పెట్టానని చేతికొచ్చిన పంట కాలి బూడిదవడంతో నేను చేసిన అప్పులు ఎలా తీర్చలని వారు రోదించారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం మంజూరు చేయాలని వారు కోరారు.

మంత్రాలయం జెడ్‌పీ హైస్కూల్లో బియ్యం తనిఖీ

మంత్రాలయం ప్రతినిధి జనవరి02(మనంన్యూస్): మంత్రాలయం జెడ్‌పీ హైస్కూల్లో మంగళవారం జిల్లా సివిల్ సప్లై డిఎస్ఓ సుబ్రమణ్యం, ఏఎస్ఓ తిలక మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం తనిఖీ చేశారు. బాలెన్సు బియ్యం 7.99 క్వింటాళ్లు సరిగానే ఉన్నాయని ఏఎస్ఓ తిలక తెలిపారు. మంగళవారం తమకు హెచ్‌ఎం రాగన్న ఇచ్చిన 15 కేజీల బియ్యంతో వంట చేశామని మధ్యాహ్నభోజన నిర్వాహకులు చెబుతున్నా విచారణ అధికారులు మాత్రం తక్కువ బియ్యంతో వంట చేశారని పేర్కొన్నారు. బియ్యం సరిగాలేవని ఈ కారణంగా అన్నం ఎక్కువ కాదని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో లెక్కల ఉపాధ్యాయుడు తిమ్మప్ప పాల్గొన్నాడు.

హాలహర్వి మండలం చింతకుంటలో జన్మభూమి మా ఊరు

హాలహర్వి మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో జన్మభూమి మన ఊరు కార్యక్రమాన్ని తహశీల్దార్ ఉశేన్‌సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ అక్బర్ ఉశేన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకోవాడానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టారని అన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమం విస్మరించిన పార్టీలకు పతనం తప్పదు

– ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు

అమరా పురుషోత్తం



నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 02 :రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల సంక్షేమంపై వివక్షత చూపుతూ విస్మరిస్తున్నాయని, అలాంటి పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పతనం తప్పదని ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు అమరా పురుషోత్తం అన్నారు. మంగళవారం ఆయన నాయుడుపేటలో మాట్లాడుతూ రాజకీయ లబ్ది కొరకు ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులను వాడుకుంటున్నారని, వారి సంక్షేమంపై వివక్షత చూపుతున్నారని అన్నారు. కులాలకు చెందిన కుల వృత్తులను ప్రోత్సహించే రాజకీయ పార్టీలు ఆర్య వైశ్యులపట్ల వివక్షత తగదన్నారు. కాపులను బిసిల్లో చేర్చినట్లు వారికి ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపరచినట్లు ఆర్యవైశ్యులకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆర్థికంగా బలపరచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌లతోపాటు ప్రభుత్వం ఆర్య వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్య వైశ్యులలో అందరూ ధనవంతులు లేరని, వారిలో కూడా నిరుపేదలు వున్నారని, ప్రభుత్వం అట్టివారిని గుర్తించాలని సూచించారు. రాజకీయ పార్టీలు రాజ కీయాలలో ఆర్య వైశ్యుల పట్ల చి న్నచూపు చూస్తున్నాయని అన్నా రు. కాపులతో స మానంగా ఆర్య వైశ్యులకు కూడా రాజకీయాలలో సమ ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఎంతోమంది నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలవారు ఆర్థికంగా వెను కబడి సతమతమవుతున్నారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల సంక్షేమంపై దృష్టి సారించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచాలని, లేకుంటే ఆయా పార్టీల మనుగడ కోల్పోతారని ఆయన అన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన జన్మభూమి-మావూరు

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : భూమి-మావూరు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. మొదటగా మండలంలో తిమ్మాజీ కండ్రిగ, చిలమత్తూరు గ్రామ పంచా యతీలలో జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండలం అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, వారి అభివృద్ధే ధ్యేయంగా జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, రాయితీ రుణాలు తదితర అంశాలతో కూడిన పథకాలు అసలైన నిరుపేదలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా.. లేదా...తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. టీడీపీ ప్రభుత్వ హాయంలోపేదల అభ్యున్నతి కొరకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభించారని, వాటిని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత, అధికారులు, పార్టీ కార్యకర్తలపై వుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను అసలైన లబ్దిదారులను గుర్తించే బాధ్యత అధికారులపై వుందని, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందా లనేదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.



తిమ్మాజీ కండ్రిగ, చిలమత్తూరు గ్రామాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై నాయకులు, అధికారుల దృష్టికి వినతి పత్రాల ద్వారా వారి వారి సమస్యలను విన్నవించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభు త్వాధి కారులు సిద్ధంగా వున్నారని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మైత్రేయ, ఎం పీడీఓ శివయ్య, డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఉమా మహేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ భవాని, వైద్యులు, ఐకెపి సిసి మునెయ్య, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, ఎంపిపి తుపాకుల కన్నెమ్మ, టీడీపీ నాయకులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఏసుదాసు, రామ య్య, డాక్టర్ చెన్నకేశవులు, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, మునుస్వామిలతోపాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి-మావూరులో పాల్గొన్న వేనాటి

సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : మండలంలోని ఎన్‌వి కండ్రిగ పంచాయతీ సర్వారెడ్డి కండ్రిగ గ్రామంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఆదేశాల మేరకు 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో తహసిల్దార్ ఎ.శ్రీనివాసులు రావు అధ్యక్షతన ప్రారంభమైంది. మొదట వందేమాతరం గీతాన్ని పిల్లలు ఆలపి ంచారు. తహసిల్దార్ మాట్లాడుతూ 2 నుంచి 11వ తేదీ వరకు ఈ జన్మభూమి-మావూరు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మండ లంలో అధి కారులు 4 టీములుగా 4 పంచా యతీలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 7,8,9 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా అధికారులు అక్క డకు వెళ్లాల్సి వున్నందున ఆ తేదీలలో అధికా రులందరూ ఫ్లెమింగో ఫెస్టివల్ కు హాజర వుతారన్నారు. జన్మభూమిలో సమస్యలు స్మశానా లు, రహదారులు, విద్యుత్, పెన్షన్లు తదితర సమస్యలలో కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్క రిస్తామన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జన్మభూ మి-మావూరు కార్యక్రమం ముఖ్య





ఉద్దేశ్యం ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని తెలుసుకునేందుకు, ప్రజల సమస్యలు పరిష్క రించుకునేందుకు అని తెలిపారు. సర్వారెడ్డి కండ్రిగలో రైతులకు రుణమాఫీ మూడు విడ తలుగా రూ.71, 56,000లు చేరిందన్నారు. అంగ న్‌వాడీ భవనం నిర్మాణానికి రూ.7 లక్షలు, తాగు నీటికి రూ.20 లక్షలు ప్రభుత్వం నిధులు కేటాయి ంచారన్నారు. చంద్రన్న బీమా ప్రజలకు సరిగా అందుతు ందన్నారు. సర్వారెడ్డి కండ్రిగకు చెందిన ఎద్దల తిరుపతయ్య రోడ్డు ప్రమాదంలో చనిపోగా అతని కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.5 లక్షల చెక్కును అందజేశారన్నారు. కొందరు రైతు లు త మకు రుణమాఫీ అందలేదని అధికారులకు తెలిపారు. కాని రాజకీయ నాయకులు మాత్రం అ ర్హులందరికీ రుణమాఫీ అందినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు ఎపిఎం, ఎఓ, ఆర్ డబ్ల్యుఎస్ ఏఇ, సర్వేయర్, హౌసింగ్ ఏఇ, ఎన్‌ఆర్‌జిఎస్ ఇపి, పోలీసు సిబ్బంది, వైద్య, ఆరోగ్య, విద్యుత్, అంగన్‌వాడీ, ఉపాధిహామీ సి బ్బంది, టీడీపీ నాయకులు శంకరయ్య, క మిటీ మెంబరు వెంకటసుబ్బయ్య, పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, విఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మావూరులో పాల్గొన్న వేనాటి



సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 01 :మండలంలోని సామంత మల్లం పంచాయతీ గ్రామంలో మంగళవారం 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయ గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వికలాంగుల, వితంతువుల పెన్షన్ సమస్యలెఉ పరిష్క రిస్తామని, దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ స్పెషల్ ఆఫీసర్ డివి. రమణారెడ్డి, అన్నిశాఖల మండలాధికారులు, ఎంఆర్‌పి మునిరాజా తదితరులు హాజరయ్యారు.

ఆగని అక్రమ కలప రవాణా

దొరవారిసత్రం, మనం న్యూస్, జనవరి 02 :అక్రమంగా కలప రవాణాకు తీరప్రాంత గ్రా మాలను ఎంచుకోవడం విశే షంగా వుంది. ఈ మండలంలో తీరప్రాంత గ్రామాలైన కారికేడు, నాగి నేరి, మీజూరు తదితర గ్రామాల మీదుగా ప్రతి రోజూ ఒక లారీ అడవి కట్టెలు (కలప) రవాణా అవు తూనేవున్నా, అటవీశాఖ కాని, రె వెన్యూశాఖ వారు పట్టించుకోకపోవడం కొసమె యం. రవాణా మార్గాలు, వ్యాపారాలు పసిక ట్టడంలో ఆరితేరిన అటవీ శాఖాధికారులు చివరకు నెలసరి మామూళ్లతో చూసీ చూడనట్లుగా వ దిలివేయడంతో లారీల ద్వారా ఇక్కడ నుంచి కలప రవాణా అవుతూనే వుంది. ఇక్కడ నుంచి తమిళనాడులోని గుమ్మిడిపూడికి తరలిస్తున్నారు. కర్రతుమ్మ కట్టెలు ఒక టన్ను రూ. 3 వేల నుంచి రూ.5 వేల వరకు అక్కడ ధర పలుకుతోంది. చిట్టమూరు మండలంలోని బురదగాలి, కొత్తపాళె ం, కుమ్మరిపాళెం, మల్లాం గ్రామాల నుంచి కూడా ఇక్కడి గ్రామాల ద్వారా అక్రమ రవాణా జరుగుతోంది. మార్గమధ్యంలో పులికాట్ సరస్సు వద్ద డంపింగ్ చేసుకుని అక్కడ నుంచి తమి ళనాడుకు అక్రమ రవాణా జరుగుతూనే వుంది. దీంతో ఎంతో విలువైన వేప, కర్రతుమ్మ తదితర ర కాల చెట్లు నరికివేస్తుండడంతో పర్యా వరణానికి ముప్పు ఏర్పడే అవకా శాలున్నాయి. స్థానిక రెవెన్యూ సిబ్బంది కాని, ఫారెస్ట్ అధికారులు కాని, మామూళ్లు పుచ్చుకుని అక్రమదారులకు పరోక్షంగా సహాయదుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఆగని రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 02 : నాయుడుపేట మండలం పెరికలంపాటి కండ్రిగ గ్రామం నుంచి రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం యథేచ్చగా సాగుతోంది. ఆ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రేషన్ డీలర్‌తో సంబంధాలు ఏర్పరచుకుని ఈ వ్యాపారాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా సేకరించిన రేషన్ బియ్యాన్ని తమిళనాడు ప్రాంతాలకు వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఈ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంపై కొందరు అనేక ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ అక్రమ రేషన్ వ్యాపారం చేసే వ్యక్తిని పోలీసులు స్టేషన్‌కు పిలిపించి మందలించి అక్రమ వ్యాపారం చేయవద్దు అంటూ మందలించి పంపారు. అయిననూ ఆ వ్యాపారి తీరు మార్చుకోక,పెరికలంపాటి కండ్రిగ గ్రామం కేంద్రంగా ఎంచుకుని యథేచ్చగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. రాత్రి వేళల్లో ఈ అక్రమ వ్యాపారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీలు వచ్చి రేషన్ బియ్యం బస్తాలు తీసుకెళ్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అసలైన నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఈ అక్రమ వ్యాపారానికి ఆజ్యం పోస్తూ పక్కదారి పడుతున్నది. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారిని అడ్డుకుని, వ్యాపారులను అదుపులోకి తీసుకుని, వ్యాపారానికి సహకరిస్తున్న డీలర్లపై విచారణ జరిపి, పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధే జన్మభూమి ధ్యేయం



మాట్లాడుతున్న రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య



పించన్లను పంపిణి చేస్తున్న ఉలిగయ్య

కౌతాళం, జనవరి2 (మనం న్యూస్): గ్రామాల అభివృద్ధే జన్మభూమి ధ్యేయమని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నదిచాగి, కుంబళనూరు గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలను ఉద్దేశించి ఉలిగయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత లోటు బడ్జెట్‌లోను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రైతుల రుణమాఫి, డ్వాక్రా సంఘాల రుణమాఫితో పాటు అనేక సంక్షేమ పథకాలను టిడిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.1000కి పెంచడంతో పాటు ప్రతి నెలా 1వ తేదినే పించన్లను పంపిణి చేస్తున్నామన్నారు. టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి సహకారంతో ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు బీసి, ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజిలను నిర్మించామన్నారు. కుంబళనూరు గ్రామ రైతుల సంక్షేమం కోసం దాదాపు 800 ఎకారలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి పంటలకు తుంగభద్ర జలాలను అందించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివద్దిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం టిడిపిలోనే సాధ్యమన్నారు. ప్రజల వద్దకే అధికారులను పంపి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 2019 ఎన్నికల్లోను మరోసారి ప్రజలు టిడిపికే పట్టం కట్టాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు పించన్లను విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మి, మండల నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి, ఎంపిడివో బంగారమ్మ, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఈవోఆర్‌డి సూర్యనారాయణ, ఏవో నరసింహులు, ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి, మండల ఇంజనీర్లు మద్దిలేటి, సోమన్న, కేశవరెడ్డి, సంజీవకుమార్, రంగస్వామి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మారెన్న, మీనాక్షమ్మ, ఎంపిటిసిలు శివలీల, బసమ్మలు, ఆయా శాఖల అధికారులు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బదినేహాల్‌లో మద్యం స్వాధీనం



కౌతాళం జనవరి2 (మనం న్యూస్): మండల పరిధిలోని బదినేహాళ్ గ్రామంలో మంగళవారం పోలీసులు బెల్టుషాపులపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కటిక బాషా అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా దాడులు చేసి పట్టుకున్నారు. అతనివద్ద నుండి 10 బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి విలేకరులకు తెలిపారు. గ్రామాలలో బె ల్టుషాపులు నిర్వహించినా, మట్కా, పేకాట ఆడినా కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నందమూరి అభిమానులకు అండగా ఉంటా: తిక్కారెడ్డి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి

కౌతాళం జనవరి2 (మనం న్యూస్): మంత్రాలయం నియోజకవర్గంలో నందమూరి అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటానని టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం మంత్రాలయం నియోజకవర్గ నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం ఆద్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండ్లను తిక్కారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి అభిమానులు పార్టీలో చురుకైన పాత్రలను పోషించడంతో పాటు సేవా కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి విజయానికి అభిమానులు సైనికుల్లా పనిచేయాలన్నారు. అభిమానుల కష్ట, నష్టాలకు తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కురుగోడు, అబిమాన సంఘం నాయకులు రహమాన్, నరసింహనాయుడు, బజారి, లవకుమార్‌లు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి



ఎస్ఐని సత్కరిస్తున్న కాత్రికి గ్రామస్థులు

కౌతాళం జనవరి2 (మనం న్యూస్): ప్రతిఒక్కరు సోదర భావంతో మెలిగిన ప్పుడే సమాజంలో సమస్యలు ఉత్పన్నం కావని కౌతాళం ఎస్సై సుబ్రమణ్యం రేడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని కాత్రికి గ్రామస్థులు ఎస్సైను పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా 2018 సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, కక్షలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలన్నారు. శాంతియుత జీవనంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్ర, ఎంపిటిసి మారెన్న, గ్రామ పెద్దలు ఈరన్నగౌడ్‌లు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా వరం లాంటిది



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఉలిగయ్య

కౌతాళం జనవరి2 (మనం న్యూస్): చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు వరం లాంటిదని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో ఇటీవలనే లాలమ్మ అనే మహిళ మృతిచెందగా నామినీగా ఉన్న కుమారుడు రమేష్‌కు తక్షణ సహాయంగా రూ.5వేలను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఉలిగయ్య మాట్లాడుతూ ఇలాంటి పథకం దేశంలోనే మొదటిసారిగా చంద్రబాబునాయుడు నవ్యాంధ్రలో అమలు చేశారన్నారు. 18 నుండి 50 సంవత్సరాల లోపు ఉన్న వారికి సహజ మరణానికి రూ.2లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షల వరకు బీమా మొత్తాన్ని చెల్లిస్తామన్నారు. కౌతాళం మండలంలో ఇప్పటి వరకు 100 మందికి పైగా చంద్రన్న బీమా కింద ఆర్థిక సహాయాన్ని అందుకున్నారన్నారు. ఈ పథకంలో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మి, ఎంపిడివో బంగారమ్మ, ఏపిఎం జనార్ధన్, సర్పంచ్ మారెన్నలు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరుకు స్పందన కరువు




మార్లమడికి గ్రామంలో గ్రామసభను నిర్వహిస్తున్నా దృశ్యం

హొళగుంద,జనవరి 2(మనంన్యూస్)ః ప్రభుత్వం జరుపుతున్నా 5వ విడుత జన్మభూమి మా ఊరు మొదటి రోజు కార్యక్రమం మంగళవారం హొన్నూర్,మార్లమడికి గ్రామాల్లో మండల స్థాయి అధికారులు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.ప్రసుత్తం రెతులకు వ్యవసాయ పనులు ఉండడంతో ఎక్కువ శాతం జనం రాకపోవడంతో గ్రామ సభలకు కళ తప్పింది.అధేవిధంగా అధికారులు జన్మభూమి కార్యక్రమం పె ప్రతిజ ప్రభుత్వం సందేశం గ్రామసభలో ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరిెచడంతో గత జన్మభూమిలో ఎమి జరిగింది అధే రిఫిట్ చేస్తున్నారని పలువురు వ్యాక్యానించారు.అధికారులు మాత్రం వాళ్ల పని వారు చేసుకుని మండల కేంద్రానికి వచ్చారు.ఈ కార్యక్రమంలో నోడల్‌అధికారి లక్ష్మిప్రసాద్,ఎపిడి లోకడశ్వర్,తహాశీల్దార్ సతీష్,ఎంపిడిఓ మేరి,ఎంఈఓ మహబూబ్‌జాన్, పిఆర్, విధ్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఎఈలు మాణిక్యరావు, నాగరాజు,బాలాచంద్రచారి,ఆదినారాయణ,వ్యవసాయాధికారి నరేంద్ర కుమార్, ఎపిఓ శ్రీనివాసులు,ఎపిఎం ఆంజనేయ,ఎంపిఈఓ నరసిహులు విఆర్ఓ రామాంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీలో ‘మేఘన’ విద్యార్థుల ప్రతిభ

నంద్యాల అర్బన్, జనవరి 02 (మనం న్యూస్): గతేడాది ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్2 ఫలితాల్లో నంద్యాలకు చెందిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కోచింగ్ డైరెక్టర్ సీఆర్ జయసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 ఫిబ్రవరి నెలలో ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్2 ఫలితాల్లో విద్యార్థి డి.రవి (హెచ్‌టీ నెం: 181316523) 313 మార్కులతో ర్యాంకు సాధించినట్లు చెప్పారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని ప్రముఖ న్యాయవాది, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెదుర్ల రామచంద్రరావు అభినందించారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో తమ కోచింగ్ సెంటర్ నుంచి ఐదుగురు విద్యార్థులు పంచాయతీ కార్యదర్శులుగా, డీఎస్సీలో నలుగురు ఎంపికై ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు క్రిష్ణారెడ్డి, ఖాజా, జనూలుద్దీన్, జమాల్, సుబ్బయ్య, అబ్దుల్లాలను ఆయన అభినందించారు.

కబడ్డీ టోర్నమెంట్ విజేత బల్లేకల్ జట్టు



విజేత జట్టుకు బహుమతిని అందజేస్తున్న ఎంపీపీ

పెద్దకడబూరు, జనవరి02 (మనంన్యూస్)ః నూతన సంవత్సరంను పురష్కరించుకుని యూత్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో బల్లేకల్ జట్టు విజయం సాధించింది.మంగళవారం జరిగిన ఫైనల్ పోటీలో బల్లేకల్ జట్టు 22-11 పాయింట్ల తేడాతో అలసందగుత్తి జట్టుపై విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. గెలిచిన జట్టుకు ఎంపీపీ రఘురాముడు రూ10,116లను,రన్నర్ జట్టుకు రూ5,116లను రామాంజినేయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విజేంద్రరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ శ్రీ గోపినాథ్ జెట్టి

- నక్కలదిన్నె గ్రామంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- సంఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేస్తాం
- దళితుల పట్ల వివక్ష చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్పీ
- గ్రామస్తులందరూ సోదరభావంతో మెలగాలి



గ్రామస్తులను అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

కర్నూలు, జనవరి 02, మనం న్యూస్‌: చట్టానికి అందరూ సమానులేనని, అన్ని వర్గాల వారికి సమాన హక్కులు ఉంటాయని జిల్లా ఎస్పీ శ్రీ గోపినాథ్ జెట్టి గారు అన్నారు. మేధావులు, అన్ని కులాల పెద్దలు అనాగరిక చర్యలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామాన్ని సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ శ్రీ గోపినాథ్ జెట్టి గారు ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో జరిగిన సంఘటనల గురించి తెలుసుకున్న ఎస్పీ గారు తక్షణమే స్పందించి గ్రామానికి వెళ్ళి విస్తృతంగా పర్యటించారు. దళితులు, గ్రామస్తుల మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించారు. గతంలో కూడా దళితుల పొలాలకు నీళ్ళు ఇచ్చే విషయంలో గొడవలు జరిగాయని వాటిని మనసులో పెట్టుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని , గ్రామంలోని కొందరు వ్యక్తులు కలిసి మంచి నీటి పైపులను ధ్వంసం చేశారని త్రాగడానికి నీరు లేక దళిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై నక్కలదిన్నెగ్రామానికి ఎస్పీ గారు వెళ్ళి రాత్రికి రాత్రే వెనువెంటనే గ్రామంలో త్రాగు నీటి పైపులైన్ సమస్యను పునరిద్దరించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామములో దళితులు వెట్టిచాకిరి పని చేయలేదన్న నెపంతో దళితవాడకు వెళ్ళే మంచినీటి సరఫరాతో పాటు నిత్యావసర సరుకులు తదితర సేవలను నిలిపివేయడం సరికాదని గ్రామపెద్దలకు సూచించారు. ఇరువర్గాలతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదు మేరకు నీటి పైపులు పగల కొట్టిన వ్యక్తులపై కేసులు నమోదు చేశామని గ్రామంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగుకుండా పోలీసుపికెట్ కొనసాగిస్తున్నామన్నారు. గ్రామంలోని యువత, వృద్ధులు, మహిళలతో మాట్లాడి , ఇకపై ఏటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హామి ఇచ్చి వారిలో మానసికస్థైర్యం కలిగించారు. జిల్లా ఎస్పీ గారి వెంట నంద్యాల డిఎస్పీ రామసుందర్, ఆళ్ళగడ్డ డిఎస్పీ చక్రవర్తిగారు, రుద్రవరం ఎస్పీ హనుమంతయ్య ఉన్నారు.

ప్రాణవాయువు ఇస్తున్నా.. ప్రాణాలు తీస్తున్నారు

ముస్సిపల్ నిర్లక్ష్యం... ఈ మొక్కలకు శాపం



వాడిపోయి మొక్కలు

నంద్యాల (టౌన్), డిసెంబర్ 31(మనం న్యూస్): మీకు అహ్లాదాన్ని ఇస్తూ...కనువిందు చేస్తూ... ప్రాణవాయువు ఇస్తూ మీ ప్రాణాలు కాపాడుతున్న మా ప్రాణాలు తీయటం ఎంతవరకు న్యాయం'' అంటూ మాటలు రాని మొక్కలు మౌనంగా ప్రశ్నిస్తున్నాయి,మా ప్రాణాలు కాపాడండంటూ దీనంగా వేడుకుంటున్నాయి. నంద్యాల పట్టణ విస్తరణ,రాకపోకల నియంత్రణ, సుందరీకరణ పనుల్లో భాగంగా సంజీవనగర్ గేటు నుంచి బొమ్మల సత్రం ఫ్లైఓవర్ వరకు, సూరజ్ గ్రాండ్ హోటల్ నుంచి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు రోడ్డు డివైడర్ల నిర్మాణం జరిగింది. రోడ్డు మార్గంలో ఆహ్లాదంతో పాటు పచ్చదనాన్ని పంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించింది. నంద్యాల ముస్సిపల్ అధికారు ప్రభుత్వ ఉద్దేశ్యానికి తూట్లు పొడుస్తూ మొక్కల పరిరక్షణను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో మొక్కలు ఎండిపోతూ అధికారుల నిర్లక్ష్యాన్ని మౌనంగా ప్రశ్నిస్తున్నాయి. మొక్కల పట్ల అధికారుల తీరుకు పట్టణ వాసులు ఆసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోతున్న మొక్కలకు నీరు పోసి వాటి ప్రాణాలు కాపాడి, పట్టణంలో పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..!





జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి, విద్యార్థినికి స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు, జనవరి02 (మనంన్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూ స్తానని టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి హామి ఇచ్చారు. మంగళవారం మండలపరిధిలోని నౌలేకల్, తారాపురం పంచా యితీలలో నిర్వహించిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ మాటల ప్రభుత్వ కాదని చేతల ప్రభుత్వమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.రూ200 పింఛన్ రూ 1000లకు, రూ500 పింఛన్‌ను రూ1500లకు పెంచి ప్రతి నెల ఒకటోతారీఖునే అందిస్తున్నామన్నారు. త్వరలోనే పులికనుమ ప్రాజెక్టు ద్వారా సాగు, నీరందించి ఆయకట్టు పొలాలను సస్యవామలం చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్ లను,సంకాత్రి కానుకల కిట్టులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి,కన్వీనర్ ఈరన్న, ఆయా గ్రామాల సర్పంచులు నాగేష్,పద్మ,మండల ప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డి,వెటర్నరీ ఏడీఏ రమణ,ఎంపీడీఓ వర ప్రసాద్‌రావు, తహశీల్దార్ రమాదేవి,ఏఓ హేమలత, వైద్యాధికారిణి విజయమాధురి,పశువైధ్యాధికారి నరేంద్ర, ఏఈలు వేణుగోపాల్, గోవిందు, నాగ మల్లయ్య, దేవదాసు, ఎసై శివాంజల్,ఏపీఎం పుష్పవతి, ఏపీఓ భక్తవత్సలం,ఆయా గ్రామాల పంచాయితీ, రెవిన్యూఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావాహులకు మొండిచెయ్యి: జన్మభూమి కార్యక్రమంలో కొత్త ఫించన్లు,రేషన్‌కార్డులు ఇస్తారనుకున్న ఆశావాహులకు నిరాశే మిగిలింది. మండలంలో కొత్త పింఛన్లకు 618 మంది, రేషన్ కార్డులకు 845 కుటుంబాలు దరాఖస్తు చేసుకు న్నారు. అయితే ఒక్క పింఛను కూడా మంజూరు కాలేదు. అలాగే రేషన్‌కార్డులు సైతం ఒక్కటి కూడా మండలానికి రాలేదు.

దీంతో దరాఖస్తు చేసుకున్న వారు ఆశతో కార్యక్రమంకు రాగ ఏ ఒక్కటి ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.కేవలం కొత్త దరాఖస్తులను తీసుకోవడానికి కార్యాక్రమంను చేపట్టినట్లు ఉందని ప్రజలు వాపోయారు.

దిష్టిబొమ్మలా పంచాయితీ భవనం



పెద్దకడబూరు, జనవరి02 (మనంన్యూస్): మండలపరిధిలోని మేకడోణ గ్రామంలో లక్షలు ఖర్చు చేసి చేపట్టిన పంచాయితీ భవన నిర్మాణం నిలిచిపోయి దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది.ఐదేళ్లక్రితం ఉపాధిహామి నిధులు రూ12లక్షలతో పంచాయితీ భవన నిర్మాణం ను చేపట్టారు.అయితే కాంట్రాక్టర్ టాప్ వరకు నిర్మాణంను చేపట్టి బిల్లులు సక్రమంగా రాకపోవడంతో నిర్మాణంను నిలిపివేశాడు. అప్పటి నుంచి అలానే ఉన్న పంచాయితీ అధికారులు కాని, పాలకు లు కాని నిలిచిపోయిన నిర్మాణంను పూర్తి చేయకపోవడం విశేషం. పైగా మందు బాబులకు అడ్డగా మారింది.అంతేకాక అలానాపాలన కరువై గోడలు కూలిపోతున్నాయి. ఇప్పటికైన నిలిచిపోయిన నిర్మాణంను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రయాణం... ప్రమాదకరం

రక్షణ గోడలు లేని నంద్యాల భీమవరం వంతెన



నంద్యాల (టౌన్), డిసెంబర్ 31(మనం న్యూస్): ప్రజాప్రతినిధులు,అధికారుల నిర్లక్ష్యలేమి కారణంగా నంద్యాల పట్టణం నుంచి బీమవరం గ్రామానికి వెళ్లే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పట్టణం నుంచి బీమవరం, పివినగర్‌కు వెళ్లాలంటే హరిజన పేట కబేళా సమీపంలో ఉన్న వంతెన మీద వెళ్లాల్సిందే. దశాబ్దాల కాలం క్రితం ఉన్న అవసరాల నేపథ్యంలో నిర్మించి ఈ వంతెన ప్రస్తుత ప్రజల ప్రయాణ అవసరాలకు అనుగుణంగా లేదు. నిత్యం ఈ వంతెన మీదుగా పదుల సంఖ్యలో వాహనాలు, ఆర్‌టిసి బస్సులు, పాఠశాలల బస్సులు తిరుగుతుంటాయి. వంతెనకు రక్షణ గోడలు లేకపోవటంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రక్షణ గోడ లేని ఈ వంతెన మీద నుంచి పలుమార్లు వాహనాలు నదిలో పడి ప్రయాణికులు గాయపడ్డ సందర్భాలు అనేకం. విషయం అధికారులకు తెలిసినా వంతెన మీద రక్షణ గోడ నిర్మించే చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. నంద్యాల ఎంపి, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని వంతెన మీద రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

దళితులకు గ్రామ బహిష్కరణ

రుద్రవకం, జనవరి 02, మనం న్యూస్‌: రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామ పంచాయితీ నక్కల దీన్నే గ్రామం దళితులను అగ్రవర్ణాల వారు గ్రామ బహిష్కరించి మౌలిక వసతులైన త్రాగు నీరు, కరెంటు, పాలు, కూరగాయలు, వంట సరుకులు, తదితర వ్యాపార లావాదృవీలను నిలిపివేసి దళితులతో మాట్లాడినా వారికి వంట సరుకులు గాని, త్రాగునీరు తదితర వసతులు కల్పించినా ఐదు వేల రూపాయలు జరిమానా విధిస్తామని దండోరా వేయి చి హుకుం జారీ చేయించిన వైనం గ్రామంలో చోటు చేసుకుది గ్రామస్థుల వివరాలు మేరకు అగ్రవర్ణాల వారికి సంబంధీచిన వారు చనిపోతే గ్రామంలో ఉండే దళితులు స్మశానంలో గుంతలు తీయాల్సి ఉందని చెప్పి దళితులు ఎట్టి పనులు చేయడానికి ప్రస్తుత కాలంలో మేముచేయమని చెప్పినా బలవంతంగా బెదిరించి గుంతలుతీయించడం కోసం ప్రయత్నిస్తున్న రని భర్తలు లేకుంటే భార్యలు గుంతలు తీయాల్సిన పరిస్థితీ రావడంతో ఎట్టి పనులు మానుకోవడానికి సిద్ధంగా ఉన్న దళితులపై వివక్ష చూపుతూ త్రాగునీటి పైపులు బంధించడం, అవసరమైతే ప్రొక్లెయిన్లతో ఇండ్లను గ్రామంలో లేకుండా చేస్తామని అగ్రవర్ణాల నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించి న్యాయం చేయాలని కొరుకుతూ నంద్యాల ఆర్.డి.ఓ, జిల్లా యస్.సి.,యస్. టి.విజలన్స్ కమిటీ మెంబర్లు వరికుటి. హన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు రైతాంగం కన్నీరు తుడుచుదాం...

- ప్రకృతి భీభత్సం...
  రైతాంగం సంక్షోభంలో పడింది...
- జిల్లాలో రైతులను ఆదుకోవాలి
- భీమాను రైతులందరికి వర్తింపచేయాలి
- పార్లమెంట్‌లో బుట్టా రేణుక చర్చ



కర్నూలు ప్రతినిధి, మనంన్యూస్: ఏక కాలంలో అతివృష్టి, అనావృష్టి వచ్చింది. పైగా గిట్టుబాటు ధర కూడా లేకపోయింది. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. దీంతో జిల్లాలో రైతాంటం కష్టాలలో కన్నీరు పెట్టుకుంటుంది. గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. వలస బాటలో గ్రామాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో రైతులను ప్రజలను కాపాడాల్సిన , వారికి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ మంగళవారం పార్లమెంట్ సమావేశాలలో కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక గళాన్ని విప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కంటికి కట్టినట్లు వివరించారు. ప్రధానంగా పంటనష్టం, పంట భీమాలను రైతులకు సకాలంలో అంధించాలంటూ ప్రభుత్వానికి తెలిపారు.

ప్రస్తుతం వ్యవసాయదాయ రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ భీమా పథకం పరిష్కారము కానీ సమస్యల గురించి తమరి ద ష్టికి తెస్తున్నాను. వ్యవసాయ రైతుల ప్రయోజనం కొరకు స్వాతంత్రము వచ్చినప్పటి నుండి ప్రస్తుతం రూపొందించిన అత్యుత్తమ , చాల ప్రయోజనకరమైన పథకం, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం అన్నారు. అయినప్పటికీని పథకం అమలులోని అవాంతరాల కారణముగా , దేశవ్యాప్త ంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం రైతులకు ఉపశమనము కలిగించలేక పోవుచున్నవి. ఈ పథకం యొక్క అమలు రైతులకు సూార్తిదాయకంగా లేదన్నారు.

ఈ పథకం టెక్నాలజీ వాడకం ద్వారా అభ్యర్థనలు త్వరితగతిన పరిష్కరింపబడునని తెలుపుచున్నది. అభ్యర్థనలు పెట్టిన నెలకాలం లోపు అభ్యర్థనలు పరిష్కరించి రైతులకు పైకము చేరినప్పుడే అది నిజమైన సహాయ సహకారములు మరియు పథకము అమలు. ఈ పథకం భీమా సొమ్మును వాసులు చేయడంలో చూపు చున్న చొరవ భీమా సొమ్మును చెలించడంలో చూపడం లేదు (అని తెలుపుటకు చింతిస్తున్నాను). ఈ పథకం యొక్క భీమా కవర్ గణనీయంగా పెంచింది కానీ ,పంట వైఫల్యం కోసం రైతుల అభ్యర్థనలను పరిష్కరించటం లో సకాలంలో చెలింపులు చేయటం లో విఫలము అగుచున్నది. భీమా పథకం అమలు పకడ్బందిగా అమలు చేయాలని అమె కోరారు.

12నుంచి పాఠశాలలకు

సంక్రాంతి సెలవులు

యంఇఓ రామా వెంకటేశ్వర్లు



తుగ్గలి, జనవరి 2 (మనం న్యూస్): మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు ఈనె12 నుంచి 21వ తేది వరకు దాదాపు 10 రోజుల పాటు వరుసగా సంక్రాతి పండుగ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు మండల విద్యాధికారి రామా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇది వరకు జనవరి11 నుండి సంక్రాంతి సెలవులను ప్రకటించినప్పటికి 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సెలవుల్లో స్వల్ప మార్పులు చేస్తూ 11కు బదులుగా 12 నుంచి 21వ తేది వరకు సంక్రాంతి సెలవులను ప్రకటిస్తూ విద్యాశాఖ తాజా ఉత్వర్వులను జారీ చేసిం దన్నారు. తిరిగి 22న సోమవారము పాఠశాలలు పున;ప్రారంభమౌతాయన్నారు. ఈవిషయాన్ని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్దులు వారి తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

జన్మ భూమి ఒక ఫ్లాప్ షో

- 4 విడతలలో చేసింది శూన్యం
- సంక్షేమ పథకాలను అమలు చేయటంలో విఫలం
- ప్రజలు అధికారులను నిలదీయాలి
- వైసీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు బీవై రామయ్య

కర్నూలు(ఎన్టీ ఆర్ సర్కిల్), జనవరి 02, మనంన్యూస్ : జన్మభూమి ఒక ఫ్లాప్ షో అని వైసీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు బీవై రామయ్య అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మ భూమి కార్యక్రమం తో ప్రజలను ఆకర్షించడానికి అని, అయితే ప్రజలు ఇప్పుడు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. గతంలో 4 విడతలుగా జన్మ భూమి కార్యక్రమం చేశారని, అప్పుడు దాదాపుగా 6.18 లక్షల వినతి పత్రాలు 839 గ్రామాలు 230 వార్డులలో ప్రజలు పెట్టుకున్న వినతి పత్రాలు ఇంత వరకు పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్ళీ జన్మ భూమి కార్యక్రమం అని వెల్లువెత్తితే.. ప్రజలు ఛీ కొడతారని అన్నారు. ప్రస్తుతం అధికారులు, ఎమ్మెల్యే లు, మిస్టర్ లు ఈ కార్యక్రమనికి వెళ్ళడానికి సుముఖంగా లేరని, వారిని బలవతంగా పంపుతున్నారని అన్నారు. ఎందుకంటే గతంలో ఇచ్చిన హామీలు ఇంత వరకు అమలుకలేదని వాళ్లకు తెలుసు కాబట్టి అందులో సి.ఎం మొట్టమొదట చేసిన సంతకం రైతు ఋణ మాఫీ ఇంత వరకు పూర్తి కాలేదని అలాగే ,నిరుద్యోగ భృతి, రూ.2 లకు 20లీటర్ల మంచి నీరు , డ్వాక్రా మహిళలకు ఋణ మాఫీ,బాబు వస్తే జాబు వస్తాద్దన్న హామీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఏ మైంది అని ఈ యొక్క హామీలన్నీ మట్టిలో పెట్టి మళ్లీ జన్మ భూమి అనటం చాలా విడ్డూరంగా వుందని అయన అన్నారు.ఈ జన్మ భూమి కార్యక్రమం నికి ఒక కమటీని ఏర్పాటు చేస్తారు అని వారు రేషన్ కార్డు లేకున్నా వాళ్ళు కమిటీ వద్దకు వెళ్లుతే వాళ్ళకి ముడుపులు ముట్టందే పని చేయరనీ అలంటపుడు ప్రజలకు ఎక్కడ సంక్షే మ పతకాలు అందుతాయని ప్రజలు ఎక్కడ సంత్రుప్తి చెందుతారని ఎద్దేవ చేశారు. సీఎం రైతులకు ఋణ మాఫీ 85 వేల కోట్ల రూపాయలు కాగా ఇప్పటవరకు రైతు లకు 13 వేల కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారనీ ,రైతులకు ఋణ మాఫీ కాక పోగ బ్యాంకులు రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదనీ రైతులు ఆదుకొనే నాథుడు కరువైనడని ఆయన అన్నారు.అలాగే ఎస్. సి, ఎస్.ఎస్టీ లకు ప్రతి భూమి లేని నిరుపేదలకు అందరికీ 2 ఎకరాల భూమి ఇస్తాన్నా హామీ ఏమైనది అని ప్రజలు నేడు నిర్వహిస్తున్న ఈ కార్యకరమంలో నిలదీయాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు నిస్తోంది అయన తెలిపారు.అందుకే రాబోవు కాలంలో జగన్ అధికారంలోకి వస్తేనే ఈ సమస్య లు పరిష్కారం అవుతాయని అయన తెలిపారు.జగన్ పాదయాత్రకు విశేష స్పంద న వుందని కొన్ని లక్షల వినతులు వెలు వెత్తున్నయని వీటి నీ చూచి చంద్ర బాబు వెన్ను లో వణుకు పుడుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమనికి ఎస్. సి సెల్ మద్దయ్య ,బెల్లం మహేష్ రెడ్డి ,పర్ల శ్రీధర్ మొదలగు వారు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీవై రామయ్య

ఎస్సీ ఎస్టీ అంశాలు ప్రభుత్వం అమలు చేయాలి



తాగునీటి పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నరహరి వర ప్రసాద్

రుద్రవరం,02 జనవరి, మనం న్యూస్: చట్టంలో ఉన్న ఎస్సీ ఎస్టీ అంశాలు ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు నరహరి వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామాన్ని సందర్శించారు. ఆయన గ్రామంలోని దళిత కాలనీలో పర్యటించారు. ఆయన కాలనీలోని దళితుల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చేయాలని నంద్యాల ఆర్డీవో రామ్ సుందర్ ను ఆదేశించారు. గ్రామంలోని 2 దళిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం అందించారు. అలాగే 2 దళిత కుటుంబాలకు రూ. 25వేల రూపాయల నగదు అందిస్తామని అన్నారు. అలాగే గ్రామంలో సమస్యకు కారణమైన 11 మందిపై కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో దళితులకు పౌర హక్కులపై సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దళితుల పట్ల వివక్ష తగదని ఆయన హెచ్చరించారు.